# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -41 - బుధవారం 8-10-2023 పేజీలు -4. వెల రూ.2/-



రష్మిక మార్ఫింగ్ వీడియో నాదే..

8లో

## బిజెపి అధికారంలోకి వస్తే బిసి సిఎం

- నీళ్లు,నియామకాలపై మోసం చేసిన బిఆర్ఎస్
- బిఆర్ఎస్, కాంగ్రెస్ నాణానికి బొమ్మాబొరుసు
- లిక్కర్ అవినీతిలో ఎవరినీ వదిలి పెట్టేది లేదు
- పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం
- హైదరాబాద్ బిసి సభలో మోడీ పిలుపు



2లో

## తెలంగాణ కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

అయా నియోజకవర్గాల్లో నిరసనలు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్న నేతలు



2లో

కాంగ్రెస్ హయాంలో

# రైతులకు అనేక కష్టాలు

### అప్పల కోసం తలుపులు,మోటర్లు పీక్కుపోయింది మరుస్తామా



- ఇప్పుడిప్పుడే రైతుల మొఖాలు తెల్లబడుతున్నాయి
- కరెంట్, రైతుబంధుతో ఆనందంగా ఉన్నారు
- వారు వస్తే ఇవన్నీ ఆగమవుతాయి జాగ్రత్త
- బిసిలంతా చైతన్యం కావాలని పిలుపు
- మంథని సభలో సిఎం కెసిఆర్ ఘాటు విమర్శలు

మంథని,నవంబర్ **జనవాహిని**

కాంగ్రెస్ హయాంలో రైతులు ఎన్నో బాధలు పడ్డారని సీఎం కేసీఆర్ చెప్పారు. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు రైతుల మేలును పట్టిం చుకోలేదని విమర్శించారు. మంథని నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని కట్టకపోతే తలుపులు పీక్కపోయిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇస్తున్నమని

- మిగతా 2లో పేజిలో

## కేసీఆర్‌ను ఓడించేందుకు దండుగా నేతలు

ఎందరు వస్తున్నా మేం ఎవరికీ భయపడం

సింహం సింగిల్‌గా వస్తుంది

ఢిల్లీ దొరల నుంచి కేసీఆర్‌ను కాపాడే బాధ్యత ప్రజలదే

చేరికల కార్యక్రమంలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్: **జనవాహిని**

'తెలంగాణకు ఉన్న ఒకే ఒక్క గొంతు కేసీఆర్. ఆయన గొంతు నులిమి ఓడించడా నికి చాలా మంది నాయకులు వస్తున్నరు. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, 15 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, సామంతు లు, మాజీ మంత్రులు దిగుతున్నరు. కాంగ్రెస్ నుంచి రాహుల్, ప్రియాంక, ఖర్గే, సిద్ధరామయ్య దండు కట్టి తెలంగాణకు క్యూ కడుతున్నరు. కేసీఆర్ బొండిగ పిసికేందుకు ఎంత మంది వస్తున్నా మేము భయపడం. మేము తెలంగాణ ప్రజలనే నమ్ముకు న్నం. సింహం సింగిల్‌గా వస్తుంది.తెలంగాణ గొంతు కేసీఆర్‌ను ఖతం చేసేందుకు ఢిల్లీ దొరలు

మిగతా 2లో




## వుయ్‌వర్క్ దివాలా!

న్యూయార్క్ **జనవాహిని** ఆఫీస్ స్పేస్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అంతర్జాతీయ దిగ్గజం వుయ్‌వర్క్ దివాలా ప్రకటించింది.వ్యాపారాన్ని యథాప్రకారం కొనసాగిస్తూ, కార్యకలాపాలను పునర్‌వ్యవస్థీకరించుకునే దిశగా అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలు చేసింది. వ్యాపార పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. కమర్షియల్ ఆఫీస్ లీజుల పోర్ట్‌ఫోలియోను మరింత క్రమబద్ధికరించుకోనున్నట్లు పేర్కొంది.రుణభారాన్ని గణనీయంగా తగ్గించుకునే దిశగా పునర్‌వ్యవస్థీకరణ విషయంలో తోడ్పాటు అందించేలా సంబంధిత వాటాదారులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. అమెరికా, కెనడా వెలుపలి దేశాల్లోని

వ్యాపార పునర్‌వ్యవస్థీకరణపై దృష్టి

లీజుల క్రమబద్ధికరణకు కసరత్తు

మిగతా 2లో

## రాహుల్‌కు ఎవుసం తెసుసా

- ధరణి తీసేస్తే రైతుబంధు సంగతి ఎలా
- గొడ్డలి భుజాన పెట్టుకుని తిరుగుతున్నారు
- అందుకే ఆలోచించి ఓటేయాలి
- ఆగమాగం అయితే వెనక్కి పోతాం
- పదేళ్లుగా ప్రశాంతంగా తెలంగాణ
- కాంగ్రెస్ వస్తే మళ్లీ మత కల్లోలాలు తప్పవు
- పెద్దపల్లి సభలో సిఎం కెసిఆర్ విమర్శలు



పెద్దపల్లి,నవంబర్7వ **జనవాహిని**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ దూకుడు కొనసాగిస్తున్నారు. తనదైన స్టైల్లో రోజుకు మూడు నాలుగు నియోజకవర్గాల్లో ప్రసంగాలు చేస్తున్నారు. మంగళవారం కూడా చెన్నూర్, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం పాల్గొన్నారు. పెద్దపల్లి సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కీలక నేత రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తమంటూ రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'రాహుల్‌గాంధీ ధరణిని తీస్కపొయ్ బంగాళాఖాతంలో వేస్తం అంటున్నడు. ఆయన ధరణిని తీసి

- మిగతా 2లో పేజిలో

## సకల జనుల సమరంతోనే తెలంగాణ

- తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన బిఆర్ఎస్
- రాష్ట్రం ఏర్పాడ్డా ఫలాలు సామాన్యులకు అందడం లేదు
- మోడీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు
- హైదరాబాద్ మోడీ సభలో జనసేనాని పవన్ కళ్యాణ్



హైదరాబాద్,నవంబర్7 **జనవాహిని**

సకల జనులు సమరం చేస్తేనే తెలంగాణ వచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. 'జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం పోరాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం. రాష్ట్రం వచ్చి కూడా ఫలితాలు అందరికీ అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌లో

- మిగతా 2లో పేజిలో



# బీఆర్ఎస్ ఓటమి ఖాయం

### బీసీ ఆత్మ గౌరవ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- ఢంకా భజాయించి చెబుతున్నా
- తొమ్మిదేళ్లుగా అధికారంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విరోధి
- విరోధిని ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది
- రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

హైదరాబాద్,నవంబరు7 **జనవాహిని**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మ గౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మ, యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారిని పీఎం స్మరించుకున్నారు. నా కుటుంబసభ్యులారా అంటూ తెలుగులో ప్రసంగించిన మోదీ.. 'మీ ఆశీర్వాదంతోనే ప్రధాని అయ్యాను.. మీ ఆశీర్వాదంతోనే త్వరలో బీజేపీ బీసీ వ్యక్తి సీఎం అవుతారు' అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీపైనే విశ్వాసంతో ఉన్నారన్న ఆయన.. అన్నివర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విరోధి అధికారంలో ఉన్నారని సీఎం కేసీఆర్?ను ఉద్దేశించి మోదీ ధ్వజమెత్తారు. ఆ విరోధిని ఇంటికి



పంపాల్సిన అవసరం ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందన్న

# బీఆర్ఎస్ ఓటమి ఖాయం



మోదీ.. ఆ మూడింటి విషయంలో బీఆర్?ఎస్? మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని.. స్వరాష్ట్రంలో బీసీలను మోసం చేశారని మండిపడ్డారు. బీసీల ఆకాంక్షలను కేసీఆర్ సర్కార్ ఏనాడూ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్? కాంగ్రెస్ సీ టీమ్ అని.. కాంగ్రెస్ బీఆర్?ఎస్ సీ టీమ్ అని ఆరోపించారు. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని చెప్పారు. అవినీతి, కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలు బీఆర్?ఎస్, కాంగ్రెస్ లక్షణాలని ఆక్షేపించారు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమేనని మోదీ స్పష్టం చేశారు. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది తమ పార్టీనే అని తెలిపారు. అబ్దుల్ కలామ్, రామ్‌నాథ్ కోవింద్, గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘటన భారతీయ జనతా పార్టీకే దక్కుతుందన్నారు. ఈ క్రమంలోనే ఓబీసీని అయిన తనను ప్రధానిని చేసింది, ఓబీసీలకు ఎంపీలుగా ఎక్కువ అవకాశాలిచ్చింది బీజేపీ అని చెప్పారు. బీసీ యువత కోసం బీఆర్?ఎస్ పార్టీ ఏమీ చేయట్లేదని.. వారికి రూ.లక్ష ఇస్తామని వాగ్దానం చేసి నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్?ఎస్ నేతల్లో అహంకారం కనిపిస్తోందని మోదీ మండిపడ్డారు. అవినీతి సర్కారును ఇంటికి పంపడం తథ్యమన్నారు. ఢంకా భజాయించి చెబుతున్నా.. బీఆర్?ఎస్ ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలని ఆరోపించారు. తెలంగాణ యువతను కేసీఆర్ సర్కారు మోసం చేసిందన్న మోదీ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ.. యువత జీవితాలను దుర్భరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బీఆర్?ఎస్?ను ఇంటికి పంపాలా.. వద్దా? అని ప్రశ్నించిన ప్రధాని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అధికారంలోకి వస్తే పేదలకు ఐదేళ్ల పాటు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తామని.. ఇది మోదీ ఇస్తున్న గ్యారెంటీ అని స్పష్టం చేశారు. సకల జనుల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నామని, 4 కోట్ల మంది పోరాటం చేస్తేనే తెలంగాణా వచ్చిందన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. అయితే నీరు-నిధులు-నియామకాలు అందరికీ అందుతున్నాయా అనేదే ఇక్కడ ప్రశ్న అని అభిప్రాయపడ్డారాయన. తెలంగాణలో మోదీ ఆధ్వర్యంలో బీసీ అధికారం సాకారం కావాలన్నారు పవన్ కళ్యాణ్. నోటితో చెప్పడం తేలికేనని.. చేయడం కష్టమని.. బీసీ ముఖ్యమంత్రిని బీజేపీ ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆ ప్రకటనకు జనసేన పూర్తి మద్దతు ఉంటుందన్నారు పవన్. ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2004-14 వరకు ఎన్నో ఉగ్రవాద దాడులు జరిగాయని.. కానీ మోదీ వచ్చినప్పటి నుంచి వాటిని కంట్రోల్ చేశారని పవన్ కళ్యాణ్ అన్నారు. 30 ఏండ్లల్లో లేని అభివృద్ధి.. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన 10 ఏండ్లలో జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని అరికట్టడమే కాదు.. ప్రతీ భారతీయుడి గుండెల్లో మోదీ ధైర్యం నింపారని కొనియాడారు. 'మోదీ ఎన్నికలనే దృష్టిలో పెట్టుకుంటే ట్రిపుల్ తలాక్ రద్దు చేసే వారు కాదు.. ఆర్టికల్ 370 రద్దు చేసేవారు కాదు. ఆయన అద్భుతమైన విజనరీ లీడర్. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచింది. ప్రపంచం మొత్తం మనల్ని ప్రశంసిస్తోంది' అని అన్నారు పవన్ కళ్యాణ్. ప్రధాని మోదీ ప్రోత్సాహంతోనే చంద్రయాన్ 3 విజయం సాధించిందని చెప్పారు. దేశంలో మరోసారి మోదీ అధికారంలోకి రావాలంటూ 'ఔర్ ఏక్ బార్ మోదీజీ' అని పవన్ కళ్యాణ్ నినదించారు.

# రాహుల్‌కు ఎవుసం తెసునా



(మొదటి పేజి (తరువాయి)

బంగాళాఖాతంలో వేస్తమని మాట్లడతడు. దీనిపై రైతులు సీరియస్‌గా ఆలోచన చేయాలన్నారు.. వాళ్లు కుళ్లా చెప్తున్నరు. ధరణిని తీసేసేందుకు గొడ్డలి భుజాన పెట్టుకుని రెడీగా ఉన్నరు. మరి ధరణిని తీసేస్తే రైతుబంధు ఎట్లొస్తది..? వడ్లమ్మిన పైసలు ఎట్లొస్తయ్..? రైతు చనిపోతే రైతు బీమా ఎట్లొస్తది..? మళ్లీ ఎమ్మార్వో ఆఫీసు, పహానీ నకల్‌లు, అగ్రికల్చర్ ఆఫీసర్ సంతకం అనుకుంట తిరగాలె. ఎన్నెకరాలు ఉందంటరు..? ఎంతొస్తదంటరు..? రూ.80 వేలు వస్తయంటే నాకు ఓ రూ.30 వేలు ఇయ్యి సంతకం పెడుతం అంటరు. అంతేనా.. కాదా..? అంటే మళ్ల దళారీ రాజ్యం వస్తది. అందుకే ఇయ్యన్నీ ఆలోచించి ఓటేయాలె' అని సీఎం కేసీఆర్ కోరారు.

ఈ వందేండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది.. రాష్ట్రంలో కర్ఫ్యూ లేదు.. లొల్లి లేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం గత పదేండ్ల నుంచి ప్రశాంతంగా ఉంది. ఈ 100 ఏండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది. కర్ఫ్యూ లేదు.. పంచాయితీ లేదు.. లొల్లి లేదు. మంచిగా ఉన్నది.. అందరం కలిసిమెలిసి బతుకుతున్నాం. అదే కాంగ్రెస్ ఉన్నప్పుడు తెల్లారితే కర్ఫ్యూ, మతకల్లోలాలు, ఆ పంచాయితీలన్నీ ఎవరు పెట్టారో ఆలోచించాలి. ఓటు అనేది ముఖ్యం. పాలిటిక్స్ కూడా చాలా ముఖ్యం. రాయి ఏందో.. రత్నం ఏందో గుర్తు పట్టాలి. పార్టీల వైఖరి కూడా చాలా ముఖ్యం అని కేసీఆర్ అన్నారు. 'ఎవరికిపడితే వాళ్లకు ఓటేయొద్దు. ఆగం కావద్దు. ధరణిని తీసేస్తే మళ్లీ పాత రోజులే వస్తయ్. దళారీ రాజ్యమే అయితది. రిజిస్ట్రేషన్‌ల కోసం నానా తిప్పలు అయితయ్. వెనుకటి లెక్కనే మీ భూమి మీద ప్రభుత్వంలో ఉన్న అధికారులకు పెత్తనం వస్తది. వాళ్లు తల్చుకుంటే ఎవరి భూమిని ఎవరి పేరు మీదకైనా మార్చే పరిస్థితులు మళ్లీ వస్తయ్. కానీ ధరణి ఉంటే.. ముఖ్యమంత్రి కూడా మీ భూమిని ఇంకొకరి పేరు మీదకు మార్చలేడు. మరి కాంగ్రెస్ పార్టీ ధరణి తీసేయాలనుడు కరెక్టేనా..? దీనిపై మీరు గ్రామాల్లో చర్చ పెట్టాలె. రాహుల్‌గాంధీ కూడా ధరణిని తీసేయాలంటున్నడు ఎట్ల కథ అని ఆలోచన చేయాలె. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతదనేది మీ ఊర్లల్ల తెల్వనోళ్లకు మీరే అర్థమైతట్లు చెప్పాలె. ప్రజల మేలు కోరే పార్టీకే ఓటేయాలి. అప్పుడు మీ బతుకులు బాగుంటయ్. రాష్ట్రం ఇంకింత బాగుపడుతది' అని కేసీఆర్ అన్నారు. పేదల సంక్షేమం ఎవరైనా ఆలోచించారా? పేదింటి పిల్ల పెళ్లికి లక్ష రూపాలు ఇవ్వాలని ఏ ప్రభుత్వమన్న ఆలోచించిందా? అంటూ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు.'పేదల సంక్షేమం ఆలోచించారా? ఎన్నడన్న ఎవడన్నా పేదల పిల్లల పెళ్లయితో ఓ లక్ష రూపాలు ఇవ్వాలని ఏ ప్రభుత్వమైనా ఆలోచించిందా? మరి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను వాళ్లు ఎందుకు పెట్టలేదో ఆలోచించాలి' అన్నారు. ఈ రోజు బస్తీ దవాఖాలు, పల్లె దవాఖానాలు, అమ్మ ఒడి వాహనాలు, కేసీఆర్ కిట్ ఇవన్నీ సామాజిక బాధ్యతతో, సామాన్య, నిరుపేద ప్రజలకు అవసరమైన స్కీమ్స్ తీసుకువచ్చాం.

# కాంగ్రెస్ హయాంలో రైతులకు అనేక కష్టాలు

(మొదటి పేజి (తరువాయి)

గప్పాలు కొట్టిన ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కూ చురకలు వేశారు.'కాంగ్రెస్ హయాంలో పంట పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి అప్పు తెచ్చుకున్న రైతు తిరిగి కట్టకపోతే ఇంటి తలుపులు పీక్కపోయింద్రు. బావుల కాడి మోటార్లు ఎత్తుకపోయింద్రు. అంతేగానీ రైతుల కోసం నాడు ఒక్క రూపాయి ఇయ్యలే. ఇప్పుడు రైతుబంధు అనే పథకాన్ని సృష్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. దాంతో ఇయ్యాల్ల కొంచెం కొంచెం రైతుల మొఖాలు తెల్లబడుతున్నయ్. రైతుబంధు రూపంలో పెట్టుబడి వచ్చి, పంటలకు 24 గంటల కరెంటు వచ్చి ఇప్పుడిప్పుడే రైతులు గడ్డకుపడే పరిస్థితి వస్తున్నది' అని సీఎం చెప్పారు. 'గ్రామాలు సల్లగుండాలె, వ్యవసాయ స్థిరీకరణ జరగాలె, రైతులు మంచిగ బతుకాలె అని నిర్ణయించి తాము రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు తీసుకొచ్చినం. కానీ, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. కేసీఆర్‌కు ఏం పని లేక రైతుబంధు తెచ్చిండు అంటున్నడు. నిజంగా రైతుబంధు దుబారనేనా..? రైతు బంధును ఎత్తేసేందుకు కాంగ్రెస్ గొడ్డలి భుజాన పెట్టుకుని రెడీగా ఉన్నది. వాళ్లు గెలిస్తే రైతు బంధుకు రాం రాం అంటరు. తీర్థం బోదాం తిమ్మక్క అంటే నేను గుల్లె, నువ్వు సల్లె. తియ్యగ పుల్లగ మాట్లాడితె నమ్మి గోల్‌మాల్ కావద్దు. తర్వాత నేను చేయగలిగేది కూడా ఏముండదు. మీరే కొట్లాడాల్సి వస్తది. నేను 24 ఏండ్లు కొట్లాడిన. ఇగ మీదే బాధ్యత' అని అన్నారు.'ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షుడు ఏమంటున్నడు..? కేసీఆర్ కరెంటును దుబారా చేస్తున్నడు, 24 గంటలు ఎందుకు, 3 గంటలు చాలు అంటున్నడు. మరి 3 గంటల కరెంటు సరిపోతదా..? కర్ణాటకల ఇదే కథ చేసింద్రు. ఎన్నికల ముందు 24 గంటలు ఇస్తమని చెప్పింద్రు. ఇప్పుడు 5 గంటలు ఇస్తున్నం అంటున్నరు. కానీ 4 గంటలే ఇస్తున్నరు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడ ఓ సభల మాట్లాడుతూ.. తమ దగ్గర రోజుకు 5 గంటల కరెంటు ఇస్తున్నం, కేసీఆర్ కావాలంటే నువ్వు బెంగళూరుకు రా సూద్దువు అంటున్నడు. దానికి నేనేమన్నా? 24 గంటల కరెంటు ఇస్తోళ్ల దగ్గరికొచ్చి నువ్వు 5 గంటలు ఇస్తున్నం అంటే దేంతోటి నవ్వాల్రా బాబు నాకర్థమైతలేదని చెప్పిన' అని సీఎం వ్యాఖ్యానించారు. : కొంతమంది నాయకులు పైసల కోసం అమ్ముడుపోవచ్చు.. కానీ మంథని ప్రజలకు చైతన్యం ఉంది.. నీవేం రంది పడాల్సిన అవసరం లేదని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు. మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి హైకమాండ్ ఢిల్లీలో ఉండదు. మన బాసులు తెలంగాణ ప్రజలే. ప్రజలు ఏది కోరితే అదే జరుగుతది. మన నిర్ణయాలు ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఢిల్లీలో స్విచ్ వేస్తేనే ఇక్కడ లైట్లు వెలుగుతాయి. ఇవన్నీ వట్టి పోసిగాళ్లే. టికెట్ల కోసం ఆఫీసులు కాలబెట్టుకుంటున్నారు. అలా లేదు మన దగ్గర. అందర్నీ బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నాం. వారికి డజన్ మంది సీఎంలు. ఏడాదికి ఎంత మంది మారుతరో తెలియదు.. కర్ణాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఒక నిశ్చితమైన అభిప్రాయం లేకుండా, ఒక సిద్ధాంతం లేకుండా, రాష్ట్రానికో నీతి పెట్టారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ కదా..? తెలంగాణలో ప్రకటించిన స్కీమ్స్ ఛత్తీస్‌గఢ్‌లో పెట్టారా..? పంజాబ్, రాజస్థాన్,ఇక్కడ కూడా అదే జరుగుతది. నీవేం రందీపడకు ప్రజలకు చైతన్యం ఉంది. ఆ పైసల కోసం మోసపోయేటోళ్లు కాదు ప్రజలు. ఃs నూరు కథల పడ్డా.. ప్రజల మనసులో ఏముందంటే గ్యారెంటీగా బీఆర్ఎస్ సర్కార్ వస్తది అందులో అనుమానం లేదు. అలాంటప్పుడు మధు ఉంటే లాభమైతది.. వేరే ఆయన ఉంటే లాభమైతదా..? గవర్నమెంట్ ఉన్న ఎమ్మెల్యేనే రావాలి.. అప్పుడే లాభం జరుగుతది. మంథని ఎమ్మెల్యేగా మధు గెలిస్తేనే మీకు లాభం జరుగుతుంది. ఎక్కడికి పోయినా పని చేసుకొచ్చే సామర్థ్యం ఆయనకు ఉందని కేసీఆర్ పేర్కొన్నారు

# కేసీఆర్‌ను ఓడించేందుకు దండుగా నేతలు

(మొదటి పేజి (తరువాయి)

ఒక్కటై దాడి చేస్తే కాపాడుకొనే బాధ్యత తెలంగాణ ప్రజలపైనే ఉంది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె. తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన విద్యార్థి నేత కురువ విజయ్‌కుమార్, పాలకుర్తి, ముధోల్ కాంగ్రెస్ నేతలు తిరుపతిరెడ్డి, కిరణ్ వాంగ్మోరేతోపాటు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్, జనగామ, పాలకుర్తికి చెందిన పలువురు నేతలు మంగళవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారుఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 'ఇక్కడ నాయకత్వం లేనట్లు చేతకాని, చేవచచ్చిన కాంగ్రెస్, బీజేపీ పక్క రాష్ట్రాల నుంచి నాయకులను తెచ్చుకుంటున్నాయి. తెలంగా ణ గొంతు కేసీఆర్ ఉండగా మనకు ఇతరుల అవస రం ఏముంది? తెలంగాణ కథకు స్క్రీన్ ప్లే, దర్శక త్వం కేసీఆర్. మన సినిమా బ్లాక్ బస్టర్. కానీ కాంగ్రెస్, బీజేపీకి కన్నడ నిర్మాతలు, ఢిల్లీ దర్శకులు, గుజరాత్ నటులు అని వారి సినిమా డిజాస్టర్‌గా నిలుస్తుంది' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.రేవంత్ రాష్ట్రాన్ని ప్లాట్లు చేసి అమ్మేస్తాడు

'ఐదేళ్ల క్రితం ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికి జైలుకు వెళ్లిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని ప్లాట్లు చేసి అమ్మేస్తాడు. తొమ్మిదిన్నరేళ్లుగా కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడుపుతున్నారు. తెలంగాణలోని ప్రతి వర్గానికీ కేసీఆర్ మంచి చేశారు తప్ప నష్టం చేయలేదు. విద్యుత్, సాగునీరు, తాగునీరుతో అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తోంది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా 14లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.

పాలమూరులో నిండు చెరువులు, పచ్చని పైరులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌కు 11 మార్లు తెలంగాణ ప్రజలు అధికారం, అవకాశం ఇచ్చినా సాగునీరు, తాగునీరు, కరెంటు ఇవ్వలేదు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మూడు కరెంటు చాలని రేవంత్, రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నాడు.

## వుయ్‌వర్క్ దివాలా!

**తమ కార్యకలాపాలపై ఈ పరిణామ ప్రభావం ఉండబోదని వుయ్‌వర్క్ వివరించింది. సమస్యలను పరిష్కరించుకుని, వ్యాపారాన్నిమెరుగుపర్చుకుంటూ ముందుకు సాగడంపై దృష్టి పెడుతున్నట్లు సంస్థ సీఈవో డేవిడ్ టోలీ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ ఈ ఏడాది ప్రథమార్ధంలో 696 మిలియన్ డాలర్ల నష్టం నమోదు చేసింది. జూన్ 30 నాటికి వుయ్‌వర్క్‌కు 39 దేశాల్లో 777 చోట్ల కార్యకలాపాలు ఉన్నాయి. అప్పట్లో 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ .. గతంలో దాదాపు 50 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో వెలుగొందిన వుయ్‌వర్క్ దివాలా తీయడానికి అనేక కారణాలు ఉన్నాయి.**

# ఏపీ సౌతిండియా బీహార్‌గా మారుతుంది : నారా లోకేష్

(మొదటి పేజి (తరువాయి)

చెప్పారు. భయం తమ బయోడేటాలో లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని.. సైకోను ఎదుర్కొవడానికి ఏం ప్రిపరేషన్ ఉంటుందని అన్నారు. ప్రజలే యుద్ధం చేయడానికి ప్రిపేర్డుగా ఉన్నారన్నారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్లపై క్లారిటీ వచ్చాక.. భవిష్యత్ కార్యాచరణ ఫిక్స్ చేస్తామని తెలిపారు. రేపు ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు నేతృత్వంలో సీఈఓను కలువనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వివరిస్తామన్నారు. రూ.150 కోట్లను అడ్వాన్స్ రూపంలో చెల్లించినట్టు వైసీపీ ఖాతాలో ఉందన్నారు. ఆ పార్టీకి ఇంకేం ఖర్చుల్లేవంట.. అడ్వాన్స్ రూపంలో చేసిన చెల్లింపులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. సీఎం జగన్ దొంగోడని.. దొంగోడు పేరుతో దొంగ ఓట్లు ఎందుకుండవ్ అని అన్నారు. 35 కేసుల్లో జగన్ నిందితుడన్నారు. సొంత బాబాయ్ వైఎస్ వివేకాను హత్య చేసిన వ్యక్తి సీఎం జగన్ అని విరుచుకుపడ్డారు. జనసేనతో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని... త్వరలో మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. కరవుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తాగునీటి సమస్య కూడా ఉందన్నారు. ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# సకల జనుల సమరంతోనే తెలంగాణ

మోడీ సభలో ఆయమన మాట్లాడారు. మోదీ ఎన్నికలనే దృష్టిలో పెట్టుకుంటే ఆర్టికల్ 370 రద్దు చేసేవారు కాదు. మహిళా బిల్లు తెచ్చేవారు కాదు. ఎన్నో కీలక నిర్ణయాలు మోదీ తీసుకునేవారు కాదు. భారతీయుల గుండెల్లో ధైర్యం నింపిన వ్యక్తి ప్రధాని మోదీ. 3 దశాబ్దాల ప్రగతిని ఒక్క దశాబ్దంలోనే మోదీ సాధించారని పవన్ కల్యాణ్ అన్నారు. ఐదు సంవత్సరాలకు ఓ సారి ఎన్నికలు ఉండాలి తప్ప, ఐదేళ్ల పాటు ఎన్నికలు జరగడం సరికాదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ రెండు తెలుగు రాష్టాల్ల్లో ఇదే పరిస్థితి ఉందని అన్నారు. ప్రధాని మోదీ ఎన్నికల ప్రయోజనాలే ముఖ్యం అనుకుంటే ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్ లాంటివి కీలక నిర్ణయాలు తీసుకునేవారు కాదని అన్నారు. రామమందిరం నిర్మించగలిగేవారు కాదని అన్నారు. దేశ ప్రయోజనాలే మోదీని నిర్దేశిస్తాయి కానీ, ఎన్నికల ప్రయోజనాలు కాదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈ సభకు ప్రధాని మోదీ కూడా హాజరు కాగా, ఆయనపై ప్రశంసలు కురిపించారు. మోదీ అధికారంలోకి వచ్చాకే ఉగ్రదాడులు నియంత్రించ గలిగారని అన్నారు. ప్రతి భారతీయుడి గుండెల్లో ప్రధాని మోదీ ధైర్యం నింపారని కొనియాడారు. దేశంలో ఉన్న అత్యధిక జనాభా బీసీలు. మోదీ ప్రభుత్వం బీసీలను నోటితో చెప్పి ప్రేమించలేదని, సీటుతో ఇచ్చి ప్రేమించిందని అన్నారు. మాటలతో కాకుండా, బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ప్రేమించిందని అన్నారు. ప్రధాని మోదీ ఎప్పుడూ దేశ ప్రయోజనాల కోసమే పనిచేస్తారు తప్ప.. ఎన్నికల ప్రయోజనాల కోసం కాదు. మోదీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తే ఆర్టికల్ 370, నోట్ల రద్దు చేసేవారు కాదు. తెలంగాణ సాధించినా నీళ్లు, నిధులు, నియామకాలు అందని పరిస్థితి. మోదీ నాయత్వంలో బీసీల తెలంగాణ రావాలి.

# బిజెపి అధికారంలోకి వస్తే బిసి సిఎం

హైదరాబాద్,నవంబర్ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్లు, నిధులు, నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని ప్రధాని గుర్తు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తామని మోదీ హెచ్చరించారు. 'బీసీల ఆకాంక్షలను బిఆర్ఎస్‌ఎప్పుడూ పట్టించుకోలేదు. తెలంగాణలో వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ వెళ్లిపోవాలా, వద్దా అని ప్రశ్నించారు. . మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. నేను ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అయ్యింది. అదే సంకల్పంతో తెలంగాణకు బీసీ సీఎం అవుతారు. ఇక్కడి నుంచే తెలంగాణకు బీసీ సీఎం రాబోతున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీపైనే విశ్వాసంతో ఉన్నారు. ఈ నెలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు. 9 ఏళ్లుగా విరోధి అధికారంలో ఉన్నారుని మోదీ అన్నారు. తెలంగాణలో మార్పు తుఫాన్ కనిపిస్తోంది.

# తెలంగాణ కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

హైదరాబాద్,నవంబరు7: తెలంగాణ కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు చల్లారడం లేదు. సెకండ్ లిస్ట్ విడుదల తర్వాత మొదలైన ఈ ఆగ్రహజ్వాలలు, మూడో జాబితా తర్వాత తారాస్థాయికి చేరాయి. అయా నియోజకవర్గాల్లో నిరసన సెగలు ఎగిసిపడ్డాయి. బోథ్, వనపర్తి, చెన్నూరు, పాలకుర్తి, డోర్నకల్, తుంగతుర్తి, సంగారెడ్డిలో ఆందోళనలు పీక్‌కి చేరాయి. డోర్నకల్ కాంగ్రెస్ లో గందరగోళం నెలకొంది.

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఆ ఒక్క స్థానం మాత్రమేలో అశావాహుల మధ్య పోటీతో బలనిరూణకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో టిక్కెట్ రేసులో ఉన్న నేతలు పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. సుమారు ఐదు వేల మందితో బారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి భూపాల్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ కోసం భూపాల్ నాయక్, రామచంద్రనాయక్, నెహ్రూ నాయక్ ఈ ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు.

. టిక్కెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. చివరికి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ రామచంద్రనాయక్ వేపే మొగ్గు చూపింది. దీంతో నిరుత్సాహానికి గురైన మిగిలిన ఆశావాహులు తగ్గేదీలే అన్నట్లు ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఏకంగా నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఈ నేపథ్యంలో కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ తన ప్రజాబలాన్ని పార్టీ అధిష్టానానికి చూపే ప్రయత్నాలు చేశారు.. అందులో భాగంగానే ఐదు వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు..

వివిధ కళారూపాలు, బతుకమ్మలు బోనాలతో భారీ ర్యాలీగా తరలివచ్చి మరిపెడలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కురవి వీరభద్ర స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం మరిపెడలో భారీ ర్యాలీ చేపట్టారు. అయితే ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడిన భూపాల్ నాయక్ ఖచ్చితంగా ఎన్నికల్లో విజయం సాధిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటానన్నారు.

# ఈసారి తెలంగాణ బరిలో కొత్త ముఖాలు ఇవే

హైదరాబాద్, నవంబర్ 7 ః ప్రస్తుత రోజుల్లో ఎన్నికల్లో పోటీ అంటే ఆషా మాషీ వ్యవహారం కాదు. సర్పంచ్ ఎన్నికల్లోనే కోట్లు ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో ఇక ఎమ్మెల్యేగా పోటీ చేయటమంటే మామూలు వ్యవహారం కాదు.ఆర్థిక, అంగ బలాలతో పాటు సామాజికవర్గం, పరపతి, ఇతరత్రా అంశాలు అనేకం గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయి. అందుకే ప్రధాన రాజకీయ పార్టీలు ఒకసారి గెపుపొందిన వారినే మళ్లీ మళ్లీ బరిలో దింపుతుంటాయి. ఇదే సమయంలో కొందరికి తొలిసారి టికెట్లు ఇస్తాయి. ఇప్పుడు తెలంగాణనే చూస్తే.. బీఆర్ఎస్ నుంచి నలుగురు, కాంగ్రెస్ నుంచి 25 మంది, బీజేపీ నుంచి 18 మంది అవకాశం దక్కించుకుని ఆత్మవిశ్వాసంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అయితే వీరి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే రాజకీ యాల్లో ఉండి ఎన్నికల్లో పోటీచేసిన వారికి అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది. పార్టీల బలంతోపాటు కొత్తగా పరిచయం చేసుకోవాల్సిన అవసరం ఉండదు. పోటీలో ఎదురయ్యే సమస్య లు, ఆటుపోట్లు, లోపాలు, లొసుగులు తెలుస్తాయి. ముఖ్యంగా పోల్ మేనేజ్‌మెంట్‌లో వనరులను ఎలా ఉపయోగించుకోవాలో అనేవాటిపై మంచి అవగాహన ఉంటుంది. కొత్త అభ్యర్థులు



వీటన్నిం టినీ కొత్తగా ఆరంభించాల్సిందే. వీరికి అధిష్ఠానం అండ ఉన్నా... క్షేత్రస్థాయి శ్రేణుల సహకారం అత్యంత అవసరం. ముఖ్యంగా ద్వితీయ స్థాయి నాయకులు, వారి పరిధిలో ఉండే కార్యకర్తల నమ్మకాన్ని చూరగొంటేనే ప్రజల్లోకి సాఫీగా వెళ్లడానికి సాధ్యమవుతుంది. ఈమేరకు అభ్యర్థుల్లో చాలామంది తాము టికెట్లు ఆశిస్తున్న నియోజకవర్గాల్లో ముందే ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే... పార్టీలో గతంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఇతర ఆశావహుల నుంచి అసంతృప్తి ఉండగా... వారి మద్దతు సమీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రత్యర్థులు బలమైన వారు కావడంతో వారిని ఢీకొనడానికి సర్వశక్తులు కూడగట్టుకుంటున్నారు. ఉదాహరణకు... పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై పోటీ చేస్తున్న యశస్విని(కాంగ్రెస్) తనను తాను నిరూపించుకోవడానికి శ్రమిస్తున్నారు. సిర్పూర్‌లో ఎమ్మెల్యే కోనప్ప బలమైన అభ్యర్థిగా ఉండగా... అక్కడ బీఎస్పీ తరపున పోటీ చేస్తున్న ప్రవీణ్‌కుమార్ బలం పొందేందుకు సర్వశక్తులు కూడగట్టుకుంటున్నారు. బీఎస్పీ తరపున కేడర్‌ను పెంచుకోవడంతోపాటు వారి ద్వారా ప్రచారం నిర్వహించి, ఓటర్లను ఆకట్టుకోవడానికి ఆయన కృషి చేస్తున్నారు.

ఇక, రాష్ట్రంలోని అధికార పార్టీ తరపున తొలిసారి పోటీ చేసే అవకాశం కొద్దిమందికే వచ్చింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజవర్గం నుంచి లాస్యనందిత, ఖానాపూర్ నియోజకవర్గం నుంచి భూక్యా జాన్సన్, కోరుట్ల నుంచి డాక్టర్ సంజయ్, ములుగు నుంచి భాగ్యజ్యోతి పోటీ చేస్తున్నారు.

కాంగ్రెస్: కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ మందికి తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశమిచ్చింది. ఇప్పటివరకు టికెట్లు పొందిన వారిలో రావి శ్రీనివాస్ (సిర్పూరు), అజ్మీరా శ్యామ్ నాయక్ (ఆసిఫా బాద్), కంది శ్రీనివాస్‌రెడ్డి(ఆదిలాబాద్), వెడ్మ బొజ్జు(ఖానాపూర్), ఎం.సునీల్‌కుమార్ (బాల్కొండ), వొడితల ప్రణవ్(హుజూరాబాద్), మైనంపల్లి రోహిత్‌రావు(మెదక్), బండి రమేశ్(కూకట్‌పల్లి), కస్తూరి నరేందర్ (రాజేంద్రనగర్), మెగిలి సునీత(గోషామహల్), సీహెచ్. పర్ణిక (నారాయణపేట), అనిరుధ్‌రెడ్డి(జడ్చర్ల), వారిటి శ్రీహరి(మక్తల్), రఘువీర్‌రెడ్డి(నాగార్జునసాగర్), వెన్నెల(కంటోన్మెంట్), మామిడాల యశస్విని (పాలకుర్తి), మురళీ నాయక్(మహబూబాబాద్), నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ పశ్చిమ), కేఆర్ నాగరాజు(వర్ధన్నపేట), పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్), నీలం మధు(పటాన్‌చెరు), పి.శ్రీనివాస్(కరీంనగర్), మేఘారెడ్డి వనపర్తి), డాక్టర్ మట్టా రాగమయి(సత్తుపల్లి), మాలోత్ రాందాస్(వైరా) ఉన్నారు. బీజేపీ లో తొలిసారి... రాణి రుద్రమదేవి(సిరిసిల్ల), వి.మోహన్‌రెడ్డి(బోధన్), పి.రాకేశ్‌రెడ్డి(ఆర్మూర్), దినేశ్(నిజామాబాద్ గ్రామీణ), భోగ శ్రావణి(జగిత్యాల), కందులసంధ్యా రాణి(రామగుండం), సంగప్ప(నారాయణఖేడ్), పూసరాజు (ముషీరాబాద్), మిథున్‌కుమార్ రెడి (మహబూబ్‌నగర్), దశమంతరెడ్డి(జనగామ), కుంజ ధర్మారావు(భద్రాచలం), రామలింగేశ్వరరావు(సత్తుపల్లి), బాలరాజు(పినపాక), రవికుమార్ (పాలేరు), అశ్వత్థామరెడ్డి(వనపర్తి), రామచంద్ర రాజనర్సింహా (జహీరాబాద్), పడాల శ్రీనివాస్(ఆలేరు), డా.కె.ప్రసాదరావు (పరకాల) టికెట్లు పొందారు.

## కేంద్రమంత్రి కుమారుడు లంచం డిమాండ్.. వీడియో వైరల్




భోపాల్, నవంబర్ 7 కొద్ది రోజుల్లో ఎన్నికలు జరుగనున్న మధ్యప్రదేశ్‌లో కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ కుమారుడి వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ కావడం రాజకీయ వర్గాల్లో దుమారం రేపింది. మంత్రి కుమారుడు కోట్లాది రూపాయల డబ్బు గురించి మాట్లాడటం అందులో కన్పించింది

. దీనిపై వెంటనే విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కుమారుడు దేవేందర్ సింగ్ తోమర్ లంచం డిమాండ్ చేయడం, కోట్లాది రూపాయల లావాదేవీల గురించి మాట్లాడటం స్పష్టంగా కనబడుతున్నదని, దీనిని ఈసీ తీవ్రమైన అంశంగా పరిగణించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు.

## వర్క్ ఫ్రం జైల్ .. సీఎం కేజ్రీవాల్‌తో ఆప్ ఎమ్మెల్యేలు



న్యూ ఢిల్లీ, నవంబర్ 7 ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం పార్టీ ఎమ్మెల్యేలతో కీలక సమావేశం నిర్వహించారు. ఒక వేళ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసినా, ముఖ్యమంత్రిగా ఆయనే కొనసాగాలని పార్టీ ఎమ్మెల్యేలంతా ముక్తకంఠంతో కోరినట్టు ఆప్ వెల్లడించింది. గతవారం కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఈడీ ఆరోపణల్ని రాజకీయ ప్రేరేపితంగా పేర్కొంటూ సమన్లను ఆయన తిరస్కరించారు. నవంబర్ 2 నాటి ఈడీ విచారణకు హాజరుకాలేదు. మావేశ వివరాల్ని ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా కు వెల్లడించారు. 'కేజ్రీవాల్‌ను ఎన్నికల్లో ఓడించటం సాధ్యం కాదని గ్రహించిన బీజేపీ, కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నది. కేజ్రీవాల్ అరెస్టయితే.. ప్రభుత్వ అధికారులు జైలుకు వెళ్లి సీఎంతో సమావేశమవుతారు. పరిస్థితులు చూస్తుంటే మమ్మల్ని కూడా జైల్లో పెట్టొచ్చు. అప్పుడు మేమంతా జైల్లోనే క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తాం. అప్పుడు కూడా ఢిల్లీ ప్రభుత్వ పనులు మాత్రం ఆగవు' అని భరద్వాజ్ అన్నారు. ఎన్నికల ముంగిట ఈడీని అడ్డుపెట్టుకుని విపక్ష నేతలను కేంద్రం వేధిస్తున్నదని ఆప్ ఆగ్రహం వ్యక్తంచేసింది.

## ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులకు తప్పిన ముప్పు

అహ్మదాబాద్, నవంబర్ 7ః గుజరాత్‌కు గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన విజయ్ రూపానీ, సురేశ్ మెహతా రోడ్డు ప్రమాదాల నుంచి త్రుటిలో బయటపడ్డారు. సోమవారం వేర్వేరు చోట్ల ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. విజయ్ రూపానీ కాన్వాయ్ అహ్మదాబాద్, రాజ్‌కోట్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ప్రభు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటేందుకు ప్రయాణిస్తుండగా.. మాజీ సీఎం కాన్వాయ్‌లోని ఓ కారు బైక్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో రూపానీ వేరే కారులో ఉన్నారు. గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసిన రూపానీ.. అతడిని ఆసుపత్రికి తరలించారు. మాజీ సీఎం మెహతా కారును మోర్బీ జిల్లా హల్వద్ పట్టణం సమీపంలో ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.

## పారిస్ ఎయిర్ పోర్టులో నమాజ్..


### - సమర్థించుకున్న ప్రభుత్వం!



ఇజ్రాయెల్- హమాస్ మధ్య నెల రోజులుగా యుద్ధం నడుస్తోంది. ఈ యుద్ధం కారణంగా ఫ్రాన్స్‌లో ఉద్రిక్తతలు చోటుచేసుకుం టున్నా యి. తాజాగా పారిస్‌లోని చార్లెస్ డి గల్లె విమానాశ్రయం డిపార్చర్ హాల్‌లో 30 మంది ముస్లింలు నమాజ్ చేశారు. విమానాశ్రయం లోని టెర్మినల్ 2లో ఈ ప్రార్థనలు జరిగాయి. ఈ ఉదంతంపై ఫ్రాన్స్ మాజీ మంత్రి నోయెల్ లెనోయ్ స్పందిస్తూ ఎయిర్ పోర్టులో నమాజ్ చేయడం విచారకరమని అన్నారు. ప్రార్థనల కోసం తగిన ప్రార్థనా స్థలాలు ఉన్నాయని, అక్కడ వీటిని నిర్వహించుకోవాలని అన్నారు. ఎయిర్ పోర్టులో ఇలాంటి చర్యలను అరికట్టాలని, నిఘా మరింతగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనకు సంబంధించిన ఫొటోను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. విమానాశ్రయం ప్రార్థనా స్థలంగా మారినప్పుడు సీఈఓ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. కాగా 'విమానాశ్రయంలో ప్రత్యేక ప్రార్థన స్థలం అందుబాటులో ఉందని, ఎయిర్‌పోర్టులో నిబంధనలను అమలు చేసేందుకు విమానాశ్రయ అధికారులు కట్టుబడి ఉన్నారని ఫ్రెంచ్ రవాణా మంత్రి క్లెమెంట్ బ్యూన్ ట్విట్టర్‌లో తెలిపారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధ నేపథ్యంలో ముస్లింలకు మద్దతుగా పారిస్ ఎయిర్‌పోర్టులో నమాజ్

## ట్రాన్స్ జెండర్‌తో ప్రేమలో పడ్డ వ్యక్తి..

పెళ్లి తర్వాత పోలీసులను ఆశ్రయించారు..! వైరలవుతున్న వీడియో



లింగభేదం తెలియని ప్రేమ పెళ్లికి సంబంధించిన ఓ హృదయ విదారక ఉదంతం వెలుగులోకి వచ్చింది. దేశంలో స్వలింగ సంపర్క వివాహాలను సుప్రీంకోర్టు నిషేధించింది.కోర్టు నిర్ణయం తర్వాత స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధమైన గుర్తింపు ఉండదు. ఇదిలా ఉంటే తెలంగాణాలో ఓ ప్రత్యేక ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఒక అబ్బాయి ప్రేమ కోసం సమాజపు సంకెళ్లను తెంచుకున్నాడు. ఆ వ్యక్తి ట్రాన్స్‌జెండర్‌తో ప్రేమలో పడ్డాడు. ఈ ప్రేమ చిగురించడంతో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే ఇప్పుడు ఆ జంట పోలీసుల నుంచి రక్షణ కోరుతోంది. తెలంగాణలోని ఖమ్మంకు చెందిన గణేష్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామకు చెందిన లింగమార్పిడి దీపును వివాహం చేసుకున్నట్లు సమాచారం. పెళ్లికి ముందు దాదాపు ఏడాది క్రితం నుంచి వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. హైదరాబాద్‌లో ఈ జంట తరచూ కలవడం ప్రారంభించారు. ఆపై ఇద్దరు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారురిపోర్టుల ప్రకారం, గణేష్, దీపు భద్రత కోరుతూ ఇటీవల పోలీసులను ఆశ్రయించారు. ఈ పెళ్లికి తమ ఇరు కుటుంబాలు వ్యతిరేకిస్తున్నాయని అంటున్నారు. తమ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. కాగా, సోషల్ మీడియాలో వీరి ప్రేమ పెళ్లి వార్త వైరల్‌గా మారింది. వీరి కథ తెలిసి చాలా మంది నెటిజన్లు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.

## పంతం నెగ్గించుకున్న ఈటల, బండి సంజయ్

హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీ నాలుగో విడుత అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 12 మంది అభ్యర్థులతో కలిపి ఇప్పటివరకు మొత్తం 100 మంది అభ్యర్థుల పేర్లు ఖరారు అయ్యాయి.నాలుగో విడత జాబితాలో వేములవాడ, హుస్నాబాద్‌లలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు ఈటల రాజేందర్, బండి సంజయ్ తమ పంతాన్ని నెగ్గించుకున్నట్లు కనిపిస్తోంది.వేములవాడలో తుల ఉమాకు టికెట్ అవ్వాలని ఈటల రాజేందర్ పట్టుబట్టారు. చివరకు ఈటల తన అనుచరురాలు తుల ఉమకు టికెట్ ఇప్పించడంలో విజయం సాధించారు. అటు.. హుస్నాబాద్‌పై బండి సంజయ్ కూడా తన పంతాన్ని నెగ్గించుకున్నారు. హుస్నాబాద్ టికెట్‌ను బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి బండి సంజయ్ బట్టు పట్టి మరీ ఇప్పించుకున్నారు.బీజేపీ టిక్కెట్ తుల ఉమకు దక్కడంపై వేములవాడ బీజేపీలో ముసలం మొదలయ్యింది. క్షేత్రస్థాయిలో పనిచేసినవారిని గుర్తించలేదంటూ పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మండలాధ్యక్షులందరూ మూకుమ్మడిగా రాజీనామా చేస్తామంటు హెచ్చరికలు జారీ చేశారు. మూడురోజుల్లో టిక్కెట్ మార్చకపోతే కచ్చితంగా రాజీనామాలకు సిద్ధమంటున్నారు. ఇక టిక్కెట్ దక్కని చెన్నమనేని వికాస్ రావు.. తాను బండి సంజయ్ నేతృత్వంలో పని చేస్తానంటున్నారు.

## ఛత్తీస్‌గఢ్ తొలి దశలో ఐదుగురు హేమా హేమీలు











రాయ్‌పూర్, నవంబర్ 7ః ఛత్తీస్‌గఢ్ మొదటి దశలో ఐదుగురు వీఐపీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ఒకరు మాజీ సీఎం, ఒకరు పార్టీ అధ్యక్షుడు. ఛత్తీస్‌గఢ్‌లో తొలి దశలో 20 స్థానాల కు నవంబర్ 7న పోలింగ్ జరుగుతోంది. ఈ 20 స్థానాలకు బీజేపీ-కాంగ్రెస్‌లు పూర్తి స్థాయిలో ప్రచారం చేశాయి. తొలి దశ ఎన్నికల్లో రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. బీజేపీ-కాంగ్రెస్ నేతల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమవుతుంది. తొలి దశ బరిలో ఉన్న వారి వివరాలుతెలుసుకుందాం.

డాక్టర్ రమణ్ సింగ్

ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం డాక్టర్ రమణ్ సింగ్ రాజ్‌నందగావ్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. తొలి దశలో రాజ్‌నంద్‌గావ్‌లో పోలింగ్ జరగనుంది. డాక్టర్ రమణ్ సింగ్ ఛత్తీస్‌గఢ్‌కు 15 ఏండ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నారు. రమణ్ సింగ్ 1983లో కవార్ధా నుంచి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలో పోటీ చేయడం ద్వారా తొలిసారి రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పటి వరకు ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఒకసారి రాజ్‌నంద్‌గావ్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. రాజ్‌నంద్‌గావ్ అసెంబ్లీ నియోజకవర్గంలో వెనుకబడిన తరగతుల జనాభా అత్యధికంగా ఉంది. ఇందులో సాహు, లోధి, యాదవ్ , ఇతరులు ఉన్నారు. దీనితో పాటు, సాధారణ కేటగిరీ జనాభా కూడా చాలా ముఖ్యమైనది.

మహ్మద్ అక్బర్

ప్రస్తుతం ఛత్తీస్ గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మహ్మద్ అక్బర్ కవార్ధా అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అజిత్ జోగి ప్రభుత్వంలో మహ్మద్ అక్బర్ కూడా మంత్రిగా ఉన్నారు. 1978లో విద్యార్థి రాజకీయాలతో తొలిసారిగా కెరీర్ ప్రారంభించారు. అతను రారుపూర్‌లోని కుసుమ్ తారు లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. మహ్మద్ అక్బర్ 1998లో తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

తర్వాత 2003, 2008, 2018 ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి అసెంబ్లీకి చేరుకున్నారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు.

దీపక్ బైజ్

ఛత్తీస్‌గఢ్ రాజ కీయాల్లో యువ ముఖం, ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు దీపక్ బైజ్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆ యనను తొలిసారిగా పోటీకి దింపగా, తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కూ డా చిత్రకోట్ అసెంబ్లీ నుంచి గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మోడీ హవాలో బస్తర్ లోక్‌సభ స్థానం నుంచి గెలిచారు. 2023లో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడయ్యారు.

లతా ఉసేందిని

ఈ సారి కొండగావ్ అసెంబ్లీ స్థానం నుంచి లతా ఉసేందిని బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా టీమ్‌లో లతా ఉసేందికి కూడా చోటు దక్కింది. ఆమె రమణ్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేశారు. లతా ఉసేంది బస్తర్ ప్రాంతంలో బీజేపీకి కీలక నాయకురాలు.

మోహన్ మార్కం

ఛత్తీస్‌గఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, భూపేష్ బఘేల్ ప్రభుత్వంలో మంత్రి అయిన మోహన్ మార్కం కొండగావ్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. మోహన్ మార్కం కాంగ్రెస్‌కు ముఖ్య నేతగా గుర్తింపు ఉన్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు భూపేష్ సర్కార్ క్యాబినెట్‌లో మోహన్ మార్కంను చేర్చుకున్నారు. ఇంతకు ముందు ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు.

# దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలి..!

– నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.

– నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

– దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి.

– నంద్యాల జిల్లా ఎస్పీ %ఖ%.రఘువీర్ రెడ్డి %ఖ్రూా.



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 7. జనవాహిని న్యూస్.
దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా ఎస్పీ %ఖ%.రఘువీర్ రెడ్డి %ఖ్రూా% గారు హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.
ఎస్పీ గారు మాట్లాడుతూ గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సు కొరకు బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు నియమ నిబంధనలు సూచించడం జరిగిందన్నారు.

1. బాణాసంచా నిల్వచేసే గూడెం నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు.
2. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు.
3. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.
4. వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 5. బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు.
6. జనావాసాలకు, హాస్పిటల్స్ కు మొదలగు వాటికి దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలన్నారు.
7. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
8. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.
9. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.

జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసిన, నిల్వ చేసిన, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.
జిల్లాలోని పోలీస్ అధికారులు వారి పరిధిలో ఏర్పాటు చేసిన బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోడములను సందర్శించి వారికి లైసెన్స్ లు ఉన్నాయా లేదా? ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా? ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసినారా లేదా? అను పలు విషయాల గురించి తనిఖీ చేయాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల ఎస్పీ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు.
జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100, 112 లేదా నంద్యాల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 9154987020 కు కాల్ చేసి సమాచారం తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని నంద్యాల ఎస్పీ గారు తెలియచేసినారు.

# వచ్చే ఎన్నికలలో మరోసారి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..!

ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 7. జనవాహిని న్యూస్.నంద్యాల గోస్పాడు మండలంలోని యాలూరు గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 168 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామ వైసిపి నాయకులు అందరూ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే వారి సమస్యలను అధికారుల ద్వారా తీర్చడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామాలలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, యాల్లూరు సొసైటీ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బెక్కెం నాగేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పిపి జనార్దన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గడ్డం రత్నమ్మ, ఎంపీటీసీ లు భూరం భారతి
జజ్జరి కళ్యాణి బెక్కెం రామచంద్రారెడ్డి బెక్కెం రామేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,కైప శివరామిరెడ్డి ,మరియు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలి

– ఆపరేషన్ నిమిత్తమై వృద్ధురాలి కి ఏ పాజిటివ్ రక్తం అందజేత

–ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...

కామారెడ్డి నవంబర్ 07 (జనవాహిణి)కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామానికి చెందిన మల్లవ్వ (70) ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తనిల్వలు రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారికి కావాల్సిన రక్తాన్ని పట్టణానికి చెందిన అల్వాల కృష్ణ ప్రసాద్ మానవత దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,జిల్లా రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలన్నారు. రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,
ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలకు 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెబిసి రక్తనిధి టెక్నీషియన్ సంపత్,జీవన్,వెంకట్ లు పాల్గొనడం జరిగింది.



## సెంటర్ కు న్యూక్లియస్ జూనియర్ కళాశాల యాజమాన్యం "కొత్త పుస్తకాలు పంపిణీ"..!




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 7. జనవాహిని న్యూస్.
స్థానిక నంద్యాల పట్టణంలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఎంపీసీ, బైపీసీ మరియు ఎంసెట్ కొత్త పుస్తకాలను పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సాయిరాం రెడ్డి సన్నల ఆర్ ఆర్ ఆర్ సెంటర్ నిర్వాహకులు.

## బషీరాబాద్ మండల బీజేపీ అధ్యక్షురాలు వీరమణి కాంగ్రెస్ లో చేరిక



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 07:బషీరాబాద్ మండల బీజేపీ అధ్యక్షురాలు వీరమణి ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అభ్యర్థి మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరమణి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజేపీ అధికారంలోకి రావడం జరగదని మనోహర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు, సత్యనారాయణ రెడ్డి. రాకేష్ మహరాజ్, వెంకటేష్ మహరాజ్ శంకరప్ప, శ్రవణ్, సాయిలు, పవన్ తదితరులు ఉన్నారు.

# అవినీతి అంతం బీజేపీ పంతం

- కామారెడ్డి ప్రజలకు కూడా అవినీతి అంతమే కావాలి
-బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వేంకట రమణ రెడి



కామారెడ్డి నవంబర్ 07 (జనవాహిణి)బీబీపెట్ మండల కేంద్రానికి చెందిన 63 మంది బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వేంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కాషాయ కండువా వేసుకొని బీజేపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ముఖ్యమంత్రి ఓటమి భయంతో 100 ఓట్లకు ఒక ఇంఛార్జి నీ పెట్టీ ఓటర్లను మబ్యపెడదాం అని చూస్తున్నారని, కానీ 100 ఓట్లకు ఒక్క ఇంఛార్జి కాదు 1 ఓటు కి ఒక ఇంఛార్జి నీ పెట్టినా కామారెడ్డి లో గెలిచేది బిజేపి నే అని ధీమా వ్యక్తం చేశారు. బీ ఆర్ ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలు తమ పథకాలు గా చెప్తున్నారనీ కానీ క్షేత్ర స్థాయిలో అందే ప్రతి సంక్షేమ పతకం వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయనీ అన్నారు. అవినీతి అంతం – బీజేపీ పంతం అని, ఇప్పుడు కామారెడ్డి ప్రజలకు కూడా అవినీతి అంతమే కావాలనీ అన్నారు. ఒక్క సారి ఆలోచించి ఓటు వేస్తే అభివృద్ధి విషయంలో ముందుకు సాగుతుంది అని అన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు ...

- ఆడబిడ్డ లాగా ఆశీర్వదించండి.

- ప్రజల నుంచి మంచి స్పందన ఉంది.

- మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామనే నినాదంతో ముందుకు వెళ్తాం.

- మెదక్ బారాస అభ్యర్థి... పద్మ దేవేందర్ రెడ్డి




మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బి అర్ ఎస్ అభ్యర్థి స్వగ్రామం కోనాపూర్ పోచమ్మ ఆలయంలో. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నామినేషన్ వేసినట్టు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు..తెలంగాణ ఉద్యమ సమయంలో మెదక్ నియోజకవర్గం ప్రజలు నాకు చేదోడు వాదోడుగా నిలిచి ముందు ఉన్నారు అని పేర్కన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందు ఉంచానని అన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి ఆశీస్సులతో జిల్లా హెడ్ క్వార్టర్ అయ్యింది అన్నారు. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో సాగునీటి కోసం ఏం ఎన్ కెనాన్. ఎఫ్ ఎన్ కెనాల్ కు లైనింగ్ చేసి పంట పొలాలకు సాగునీరు అందించమన్నారు..మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరుంచడం జరిగింది అన్నారు..ఎన్నో ఏండ్ల నుంచి కలలాగానే మిగిలిపోతాయి అనుకున్నా కార్యక్రమాలను మెదక్ కలెక్టరేట్ , ఎస్పీ కార్యాలయా%శీ%, రైల్వే, మెడికల్ కాలేజీనిఏడు సంవత్సరాలలో తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ఆడబిడ్డ లాగా ఆశీర్వదిస్తూన్నారని ప్రజల దగ్గర నుంచి మంచి స్పందన ఉందన్నారు .

మెదక్ నియోజకవర్గాన్ని ప్రజల ఆశీస్సులతో మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు...పద్మా దేవేందర్ రెడ్డి తరఫున మరో నామినేషన్ సెట్ ను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ నాయకులతో కాంగ్రెస్ నాయకులు భేటి



ఆలేరు /సిపిఐ పార్టీ తో కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిల య్య సిపిఐ పార్టీ నేతలను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బోలగాని సత్యనారాయణ, నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎనిమిది మండలాల కార్యదర్శులు,ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు..

## నల్గొండ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ అభ్యర్థి ఖరారు



నల్గొండ /నియోజకవర్గం నుండి ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా పోటీలో లేనందున, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ సంస్థ తరఫున ఆ సంస్థ యొక్క ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బరిలో నిల్వనున్నారని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా, తమ ఏజెండా అంశాలతో ముస్లిం వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి పోటీకి సిద్దపడ్డామని ఆ సంస్థ యొక్క రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ తెలిపారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జావిద్ అలి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్ కు నేషనల్ తైక్వాండో మెడల్




భువనగిరి టౌన్/హైదరాబాద్ లోని బహదూర్ పల్లీ %ఇ% రోడ్, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్-2023 క్రీడా పోటీలలో 600 మంది క్రీడాకారులు పాల్గొన్నన్నారు. ఈ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.కె అర్షద్ "క్యాడెట్ విభాగంలో" జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల విద్యార్థి అర్షద్, తైక్వాండో మాస్టర్ గుర్రం రాధ గారిని అభినందించారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే..

- పైళ్ళ గెలుపు కోసం సమిష్టిగా శ్రమించాలి

-టిఆర్ఎస్ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి

-మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 7 : దక్షిణ భారతదేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే, టిఆర్ఎస్ నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా ఉండి ఎల్లవేళలా సహకరిస్తూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం అందరూ శ్రమించాలని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన ఫామ్ హౌస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాబందుల నుంచి రాష్ట్రాన్ని కాపాడలంటే, ఉద్యమకారులు, తెలంగాణ వాదులు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కెసిఆర్ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బిజెపి ,కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లాల్లో ఇంతవరకు అభివృద్ధి నోచుకోలేదని మండిపడ్డారు. గత 14 సంవత్సరాల నుండి ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గుగ్గిపాలు చేసే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలలో పోరాటం చేసి చనిపోయిన వ్యక్తుల విగ్రహాలు హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాపించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులు పూర్తి చేయకుండా గాలికి వదిలేసారని, కెసిఆర్ అధికారంలోకి రాగానే బీబీనగర్ ఏమ్స్ పై ప్రత్యేక చొరవ చూపి పూర్తి నిర్మాణం చేపట్టాలని, ప్రస్తుతం అనేకమంది పేద ప్రజల కుటుంబాలు ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది వ్యాధులను నయం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ తిరుపతి అయినా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. త్రిబుల్ ఆర్ బాధితులు ఎవరు కూడా అసహనం చెందవద్దని, అందరికీ సరైన న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాల్లో గెలిచి కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని, అందులో భువనగిరి, ఆలేరు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంగళవారం రోజున వేములకొండ దైవ దర్శనం చేసుకొని ప్రచారం మొదలుపెడతామని అన్నారు. ఏకదటగా 14 సంవత్సరాలు వనవాసం జరిపి ఇప్పుడు సొంత పార్టీకి రావడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు.

## వికారాబాద్ బిజెపి టికెట్ స్థానికులకు కేటాయించడం సంతోషకరం పెద్దింటి నవీన్ కుమార్




వికారాబాద్ జిల్లా స్టాపర్ నవంబర్ 7

మంగళవారం నాడు బిజెపి పార్టీ కార్యాలయంలో పెద్దింటి నవీన్ కుమార్ గారికి భారతీయ జనతా పార్టీ తరఫున వికారాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్టు కేటాయించడం సంతోషకరమని పెద్దింటి నవీను హర్షం వ్యక్తం చేశారు. గత 18 సంవత్సరాల నుండి బిజెపి పార్టీ పటిష్టానికి కష్టపడ్డానని నాకు అధిష్టానం టికెట్ కేటాయించడం ఒక సామాన్య కార్యకర్తగా ఉండి టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 119 అభ్యర్థుల స్థానాలను కేటాయిస్తుందని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు
దానంద రెడ్డి అన్నారు. ఎస్సీ నియోజకవర్గానికి నుండి నవీన్ కుమార్ గారికి టికెట్ కేటాయించడం అధిష్టానం మంచి నిర్ణయం తీసుకుందని. గ్రామ గ్రామాన ప్రజల ప్రజల దగ్గరికి వెళ్లి బిజెపి చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరిస్తూ వికారాబాద్ మండలం బురాన్ పల్లి గ్రామం పెదింటి నవీన్ కుమార్ గారికి ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా ఈనెల 11వ తేదీన భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి రాకకు ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో అజిత్ శంకర్ మాధవిపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి వలసలు



హాలియాపెద్దవురా మండలం, పులిచర్ల, పొట్టేవాని తాండా గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి నేడు హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, వార్డు మెంబెర్ రామారావు, యూత్ నాయకులు అఖిల్, గోపి వీరితో 100 కుటంబాలు పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్ సర్పంచ్లు దాసరి సైదమ్మ నాగయ్య, శంకర్, ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ పుల్లారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బుడిగాపాక లక్ష్మయ్య, ఉప సర్పంచ్లు బొడ్డుపల్లి చిరంజీవి, మాజీ సర్పంచ్ వెంకటయ్య,విజయ దశ్రు, శ్రీకర్ నాయక్,శివాజీ నాయక్, రవి నాయక్, బాలాజీ,రమేష్, జిల్లా కొండల్,చంద్ర శేఖర్, వినోద్, సేవా, తిరుమల్,అశోక్, రాజు, యల్లయ్య గౌడ్,సత్యనారాయణ, నారయ్య, అంజి,తదితరులు పాల్గొన్నారు..

## సంతాప సభలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుక్క సుదర్శన్




సంసా నారాయణపురం మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ బి రాములు......... మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన సింగపంగా వినయ్ గారి సంతాప సభకు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుక్క సుదర్శన్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక సమస్యలతో మరలాలు ఎక్కువగా సంభవిస్తున్న సమయంలో జాగ్రత్త పడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సింగం పంగ మల్లయ్య రమేషు పెద్దలు స్వామి కొమ్ము నరసింహ సుఖ అంజయ్య పారిజాత రేణుక తదితరులు పాల్గొన్నారు

## పలు స్వీట్ హౌస్ ల పై ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా తనిఖీ



భువనగిరి /భువనగిరి పట్టణం లోని పలు స్వీట్ హౌస్ ల పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి గ ఆకస్మికంగా తనిఖీ లు జరిపారు స్వీట్ హౌస్ లఅపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు సేకరించిన ఆహార %ఎ%శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండాఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హేచ్చరించారు

## బిజెపి ఆలేరు నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం ...





భువనగిరి/భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది... ఇట్టి సమావేశానికి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వీ శ్యాంసుందర్ రావు ,ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై అసహనంతో, వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆలేరు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బందు, బిసి బందు వంటి అనేక పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మాత్రమే ఇచ్చారని , నిజమైన పేద ప్రజలకు ఇవి అందడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారికి అందుబాటులో లేకుండా పోయారన్నారు. అవునా అందరు సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,కర్ణాటక ఎమ్మెల్యే చంద్రులమన్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్,బొట్ట అబ్బయ్య నాయకులు పాల్గన్నారు.

# సంపాదకీయం

## చిన్నాచితక పార్టీలు ప్రభావం చూపేనా?

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ ఎవరు ఎటువైపో అన్నది మెల్లగా స్పష్టం అవుతోంది. అయితే విజయం ఎవరిదన్నది మాత్రం ఇప్పుడే చెప్పలేకున్నా..అందరినీ ఆనందోడిలికల్లో ముంచేస్తోంది. ఎన్నికల ముందు సర్వసాధారణంగా అటువారు ఇటు..ఇటువారు అటు మారిపోతుంటారు. ఈ ఎన్నికల ముందు కూడా అలాంటి చిత్రాలు ఎన్నో చూశాం. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను నమ్ముకుని ఎందరో వచ్చి చేరారు. విచిత్రమేమంటే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కాంగ్రెస్‌లో కొందరికి టిక్కెట్లు దక్కాయి. కానీ బిఆర్ఎస్‌లో చేరినవారంతా కేవలం కక్షతో చేరిన వారే. వారికి ఎక్కడా ఒక్క టిక్కెట్ కూడా దక్కలేదు. వీరంతా రేపటి ఎన్నికల్లో ఎంతమేరకు ప్రభావం చూపుతారాన్నది చూడాలి. ఇకపోతే కమ్యూనిస్టులు ఏ ఎండకాగొడుగు పట్టే తత్వాన్ని పట్టుకున్నారు. గతంలో మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కెసిఆర్‌ను ఇంద్రుడు,చంద్రుడు అని పొగిడిన వారే ఇప్పుడు కెసిఆర్‌ను తిడుతూ.. కాంగ్రెస్ విదిల్చే ఒకటి రెండుసీట్ల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వీరు ఎక్కడా గెలవకున్నా కొన్నిచోట్ల ఓటమికి మాత్రం దోహదపడడం ఖాయం. ఇకపోతే అధికార పార్టీని ఎండగడుతూ వచ్చిన షర్మిల చివరకు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడం ద్వారా కొంతయినా వారికి అండగా నిలిచారు. తాను నిలబడితే చీలిక ఓట్లతో బిఆర్ఎస్ లాభిస్తుందని ఆమె గుర్తించారు. అందుకే చేసేదేమీ లేకపోవడంతో పాటు..చేతులు కాల్చుకోవడం ఇష్టం లేక ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారని భావించాల్సిందే. ఇకపోతే తెలంగాణలో బిఎస్పీకి ఊతంగా నిలిచిన ఐపిఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ ఏ



మేత్రకు ప్రభావం చూపుతారన్నది చూడాలి. ఈ క్రమంలో ఎన్నికల్లో చిన్న పార్టీలన్నీ తలో దిక్కు చేరిపోతున్నాయి. అయితే పొత్తులు లేకపోతే పోటీ నుంచి విరమించుకోవడం వంటివి చేస్తున్నాయి. కానీ బహుజనసమాజ్ పార్టీ మాత్రం ఆ దిశగా ఆలోచించలేదు. ఒంటరిగా పోటీ చేస్తోంది. కనీసం వంద స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే మూడు జాబితాల ద్వారా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అభ్యర్థుల్ని ఖరారు చేశారు. అందరి దృష్టిని ఆకర్షించేలా ఓ ట్రాన్స్ జెండర్‌కూ టిక్కెట్ కేటాయించారు. మరో వైపు తాను స్వయంగా జనరల్ సీటులో పోటీకి దిగారు. సిర్పూర్ నుంచి తాడోపేడో తేల్చుకుంటానంటున్నారు. దీంతో ఎన్నికల్లో బీఎస్పీ ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై రాజకీయవర్గాల్లో భిన్నమైన చర్చలు నడుస్తున్నాయి. కులాల కుంపట్లలో కొట్టుకుపోతున్న ప్రజలు గంప గుత్తగా బిఎస్పీకి అధికారం అప్పగిస్తారని అనుకోవాడనికి లేదు. అలా అయితే ఎస్సీ,బిసీలంతా బిఎస్పీకి అండగా నిలవాల్సిందే. కానీ అలా జరగదని గతంలో అనేక ఎన్నికల అనభువాలు చెబుతున్నాయి. తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీ ఉనికి గతంలో పెద్దగా ఉండేది కాదు. ఏదైనా పార్టీలో టిక్కెట్లు దొరకని నేతలు బీఎస్పీ బీఫాం తెచ్చుకుని పోటీ చేసి తమ సత్తా చాటేవారు. 2014లో బీఎస్పీకి ఆదిలాబాద్ జిల్లాలో రెండు సీట్లు వచ్చాయి. ఇంద్రకరణ్ రెడ్డితో పాటు కోనేరు కోనప్ప బీఎస్పీ సీట్లపై గెలిచారు. కానీ వారు కేవలం బీఫాం కోసమే ఆ పార్టీలో చేరారు. ఓ రకంగా ఇండిపెండెంట్లుగా గెలిచారు. తర్వాత వారు బీఆర్ఎస్ లో చేరారు. అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఇప్పుడు మరోసారి పోటీ చేస్తున్నారు. ఆ పార్టీకి స్థిరమైన నాయకత్వం లేదు. జాతీయ అధ్యక్షురాలు మాయవతి కూడా ఎప్పుడూ తెలంగాణపై పెద్దగా దృష్టి పెట్టలేదు. కానీ ఐపీఎస్‌గా పదవీవిరమణ తీసుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ సాదాసీదా ఐపీఎస్ కాదు. ఆయన ఐపీఎస్ అయినా.. పోస్టింగ్ మాత్రం సాంఘిక సంక్షేమ శాఖలో తీసుకున్నారు. తెలంగాణలోని గురుకుల పాఠశాలవ్యవహారాలను తొమ్మిదేళ్ల పాటు తన కనుసన్నల్లో ఉండేలా చూసుకున్నారు. 'స్వేరోస్' అనే సంస్థను పాతుకుపోయేలా చేయగలిగారు. సోషల్ వెల్ఫేర్ ఏరోస్ ను స్వేరోస్‌గా పిలుస్తారు. ఈ సంస్థను ప్రవీణ్ కుమార్ ప్రారంభించ లేదు. కానీ ఈ సంస్థకు వెన్నుముకగా ఆయన నిలిచారు. ప్రవీణ్ కుమార్ హయాంలో గురుకల హాస్టళ్లలో స్వేరోస్ విస్తృతంగా విస్తరించారు. మెల్లగా స్వేరో భావాజాలను దళిత కాలనీలకు విస్తరించారు. స్వేరోస్ భావజాలం.. చాప కింద నీరులా విస్తరించింది. ఇప్పుడు వీరినే ప్రవీణ్ కుమార్ తన బలంగా భావిస్తున్నారు. దళిత భావజాలాన్ని అందుకే విస్తృతంగా వినిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం జనాభాలో 17.5 శాతం. వీరు రాజకీయ పార్టీల భవితవ్యాన్ని మార్చేయగలరు. ఆ విషయం రాజకీయ పార్టీలకు తెలుసు కాబట్టే.. రాజకీయ పార్టీలన్నీ దళితవాదం అందుకున్నారు. అయితే.. దళితుల్లో సహజంగానే తమను పైకి రానివ్వడం లేదన్న అసంతృప్తి ఉంది. ఆ అసంతృప్తి నుంచి ఇప్పటి వరకూ ఒక్క సరైన నాయకుడు పుట్టుకురాలేదు. ఇప్పుడు తాను ఆ బాధ్యత తీసుకుంటానని.. వారికి నాయకుడిగా ఎదగాలని ప్రవీణ్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఆయన ఎంత ప్రభావం చూపిస్తుందన్నది అంచనా వేయడం కష్టంగా మారింది. రిజర్వ్ నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్ జనరల్ సీటు అయిన సిర్పూర్‌లో పోటీ చేస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీల పక్షాన గళం విప్పుతున్నా.. వారు ఏ మేరకు బిఎస్పీకి అండగా ఉంటారన్నది కూడా అనుమానమే. అసైన్డ్ భూములను అభివృద్ధి పనుల పేరిట ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపక పోవడంతో పాటు నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపైనా ప్రశ్నిస్తున్నారు.

# బిఆర్ఎస్‌కు కీలకంగా మారిన గజ్వేల్

**ఈటెల పోటీతో రాష్ట్రంలో సర్వత్రా ఉత్కంఠ**

**ప్రచారంలో పలు సమస్యలతో దూసుకుపోతున్న ఈటెల**

**ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న హరీష్ రావు**

గజ్వేల్,నవంబర్7 గజ్వేల్ నియోజకవర్గం ఇప్పుడు అందరి దీష్టిని ఆకర్శిస్తోంది. ఇక్కడి నుంచి కెసిఆర్‌పై పోటీకి మాజీమంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ రంగంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారింది. కెసిఆర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ఈటెల దీనిని బాగా ఉపయోగించుకుంటు న్నారు. మరోవైపు ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మంత్రి హరీశ్ రావు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా గజ్వేల్ ప్రచారంలో ఆయన బాగా దృష్టి పెట్టారు. సీఎం కేసీఆర్‌ని ఓడించడానికి జనం సిద్ధం అయ్యారన్నారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రచారంలో చెబుతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల నుంచి భూములు లాక్కుని ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పుతున్నారని ప్రచారం ముమ్మరం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గజ్వేల్ ఎన్నికలు జరగాలన్నారు. బెదిరింపులు, ప్రలోభాలు, డబ్బు సంచులు ఇస్తే హుజురాబాద్ లో జరిగిన సీనే రిపీట్ అవుతుందన్నారు. గజ్వేల్ ప్రజలు సీఎం కేసీఆర్ ని కసితో ఓడిస్తారన్నారు. పొరపాటున సీఎం కేసీఆర్ గెలిస్తే ఒంటిపై ఉన్న బట్టలు కూడా మిగలవని వ్యాఖ్యానించారు. సర్వేకి అందని ఫలితం గజ్వేల్ లో రాబోతుందని అంటున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు రాక.. నిరుద్యోగులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరు మీద లాక్కున్న భూములకు ఇంతవరకు పరిహారం అందించలేదని ఈటల అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు కంపెనీల కోసం పేదల భూములు లాక్కొన్ని కేసీఆర్ సర్కార్ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోంది. ప్రాజెక్టుల వద్ద టూరిజం పేరుతో మళ్లీ భూముల్ని లాక్కుంటున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే లాక్కున్న భూములన్నీ తిరిగి ఇచ్చేస్తాం. రైతుల నుంచి భూముల్ని లాక్కుని అందులో వారినే కూలీలుగా మారుస్తున్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని వారి కోసం కంపెనీలు ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోలేదు. కేసీఆర్ ను మళ్లీ గెలిపిస్తే ప్రజల బతుకులు ఆగం అవుతాయని ఈటల హెచ్చరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

ఇకపోతే మెదక్ జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు మంత్రి హరీష్ రావు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా తనపై విమర్శలు చేసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావును దృష్టిలో ఉంచుకుని మెదక్ స్థానంలో పద్మా దేవేందర్‌రెడ్డి గెలుపును సవాల్‌గా తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా కాంగ్రెస్‌కి చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, అధికార ప్రతినిధి ఆంజనేయులు తదితర నాయకులను బీఆర్ఎస్‌లోకి రప్పించారు. బీఆర్ఎస్ నాయకులతో మండలాల వారీగా సర్వే చేయిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుంటూ తదనుగుణంగా గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. నర్సాపూర్ సెగ్మెంట్‌లోసునీతారెడ్డికి టికెట్ ఇవ్వడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆయన వర్గం నాయకులు అసంతృప్తికి గురవడంతో ఇరు వర్గాలను కూర్చోబెట్టి సమన్వయం కుదిర్చారు. సిద్ధిపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న మంత్రి హరీశ్ రావు జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక ప్రచార బాధ్యతలను కూడా పర్యవేక్షిస్తున్నారు. సిద్దిపేటలో ముఖ్య నేతలకు ప్రచార బాధ్యతలను అప్పగించడమే కాకుండా వంద ఓట్ల కు ఒక ఇన్‌చార్జిని నియమించి పోలింగ్ రోజు వరకు ప్రచారాలు కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. ఇతర నియోజకవర్గాల ప్రచార బాధ్యతలను పర్యవేక్షిస్తూనే ఎప్పటికప్పుడు సిద్దిపేట పరిస్థితులను సమీక్షిస్తున్నారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం చేయడంతో పాటు అసంతృప్తులను బుజ్జగిస్తూ ఒక్కటి చేస్తున్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి హామి ఇచ్చి వారి మద్దతు పొందే ప్రయత్నాలు ప్రారంభించారు. దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర రెడ్డి పై దాడి జరగడంతో ఆయన ఆస్పత్రికే పరిమితమయ్యారు. దీంతో దుబ్బాక బాధ్యతలను కూడా తనపైనే వేసుకున్నారు.




సిద్దిపేటకు చెందిన ముఖ్య నేతల్ని దుబ్బాక మండలాల పర్యవేక్షకులుగా నియమించి ప్రచారాలు ఆగకుండా చూస్తున్నారు. దుబ్బాకలో క్షేత్ర స్థాయి పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం బాటలు వేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు మంత్రి హరీశ్ రావు స్పెషల్ ఫోకస్ పెట్టారు. బలహీనంగా ఉన్న సెగ్మెంట్లతో పాటు బలంగా ఉన్న స్థానాల్లో కూడా అన్నీ తానై నడిపిస్తున్నారు. జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులు కాస్త బలహీనంగా ఉండడంతో పార్టీ సెకండ్ క్యాడర్ నాయకులు వారికి సహకరించడం లేదు. దీంతో వారితో సమావేశమై సమస్యలు పరిష్కరించే పనిలో పడ్డారు. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు.

# ఉమ్మడి నల్లగొండలో రెడ్ల ఆధిపత్యం

## తొలిసారి పోటీలో హల్‌చల్ చేస్తున్న బిసివర్గాలు

నల్గొండ,నవంబర్7 ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరిగి పట్టు సాధించాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. మహామహులంతా ఇక్కడ రంగంలో ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి రెడ్డి సామాజిక వర్గం అగ్రనేతలు బరలిలో ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, జానారెడ్డి తనయుడు పోటీలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ రెడ్లు, ఇతర పార్టీల్లోని బీసీ అభ్యర్థులకు నడుమ పోటీ రసవత్తరం కానుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్?, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, నుంచి బలమైన బీసీ క్యాండిడేట్లు బరిలో దిగడంతో ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థులు ఉన్న నల్గొండ, సూర్యాపేట నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. వట్టె జానయ్య, పిల్లి రామరాజు యాదవ్ వల్ల బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ సర్వేలు చెప్తుండగా, పార్టీ నుంచి వాళ్లు వెళ్లిపోవడం వల్ల తమకే మేలు జరుగుతుందని బీఆర్ఎస్ సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేటతో పాటు ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి, గొంగిడి సునీత ఇలాకాల్లో బీసీ క్యాండేట్లు తాడోపేడో తేల్చుకునేం దుకు సిద్ధమయ్యారు. ఆయా పార్టీల్లోనే క్యాడర్ సైతం సామాజిక వర్గాల వారీగా చీలిపోవడంతో అగ్రనేతలకు టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ గ్రనేతల ఆధిపత్యం నడుస్తున్న నియోజకవర్గాల్లో బీసీ లీడర్లు తలపడుతుండడం ఆసక్తిగా మారింది. నాగార్జున సాగర్‌లో జానారెడ్డి కొడుకు జయవీర్ రెడ్డితో సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్, కోదాడలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి భార్య పద్మావతితో మరో సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పోటీ పడుతున్నారు



ఎంపీ కోమటి రెడ్డి పోటీ చేస్తున్న నల్గొండలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున పిల్ల రామరాజు యాదవ్, బీజేపీ నుంచి గౌడ సామాజిక వర్గానికి చెందిన మాదగాని శ్రీనివాస్ గౌడ్ బరిలో దిగారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌పై బీఎస్పీ నుంచి వట్టె జానయ్య యాదవ్, ఆలేరులో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై బీజేపీ నుంచి మున్నూరుకాపు వర్గానికి చెందిన పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి యాదవ వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య పోటీకి దిగారు. బీసీ అభ్యర్థుల పోటీ కారణంగా ఆ వర్గం ఓట్లు చీలే అవకాశం ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. ఐదు నియోజకవర్గాల్లో యాదవ, గౌడ సామాజిక వర్గంతో పాటు మున్నూరు కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ ప్రభావం ఎవరి పైన పడుతుందో తెలుసుకునేందుకు ఆయా పార్టీలు సర్వేలు చేయిస్తున్నాయి. ఏవర్గం ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపుతున్నారు.. అసలు బీసీ అభ్యర్థుల పోటీ పైన ప్రజల స్పందన ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అగ్రనేతలకు ధీటుగా బీసీ క్యాండిడేట్లు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు

. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించడంతో పాటు ప్రచార రథాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు.సామాజిక మాధ్యమాల్లో అన్ని వర్గాల ప్రజలను ఆ కట్టుకునేవిధంగా పోస్టులతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నల్గొండ, ఆలేరులో అభ్యర్థులు పల్లె నిద్ర కూడా చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో తమ పర్యటన అనంతరం ప్రజల్లో జరుగుతున్న చర్చ గురించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు.

# ఉమ్మడి జిల్లాలో పట్టుకోసం బిఆర్ఎస్ యత్నం

- ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కెటిఆర్

-స్థానిక నేతలతో వరుస మీటింగ్‌లతో దిశానిర్దేశం

-ప్రచారంలో దూసుకుపోయేలా నేతల వ్యూహం

నిజామాబాద్,నవంబర్7: ఉమ్మడి జిల్లాలో అన్ని సీట్లను కైవసం చేసుకోవడంపై బిఆర్ఎస్ దృష్టి సారించింది. కామరెడ్డిలో కెసిఆర్ పోటీకి దిగడంతో అన్ని సీట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఓ వైపు కెటిఆర్, కవిత, మరోవైపు స్పీకర్ పోచారం, మంత్రి వేముల ప్రశాంతరెడ్డిలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ప్రచారం ఊపందుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది నియోజకవర్గాల్లో భారాస విజయం సాధించింది. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన జాజాల సురేందర్ మారిన రాజకీయ పరిస్థితులతో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం తొమ్మిది స్థానాల్లో తిరిగి పాగా వేయాలనే ఉద్దేశంతో మంత్రి కేటీఆర్ రోజుకో నియోజకవర్గ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ సమాలోచన లు చేస్తున్నారు. నిఘావర్గాలతో పాటు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా సేకరించిన సమాచారాన్ని ముఖ్యనేతలకు



వివరిస్తున్నారు. కామారెడ్డి భారాస సమన్వయ కమిటీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ప్రచార సరళిని తెలుసుకుంటున్నారు. జుక్కల్ నియోజకవర్గ ముఖ్యనేతలకు ఇంటింటి ప్రచారంపై దృష్టి కేంద్రీకరి ంచాలని సూచించినట్లు తెలుస్తోంది. బాన్సువాడ నియోజకవర్గ నేతలకు సైతం పలు సూచనలు చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న నేపథ్యంలో మంత్రి కేటీఆర్ అంతా తానై వ్యవహరిస్తున్నారు. కార్యకర్తలు, నేతల మధ్య ఏర్పడిన విభేదాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. మాచారెడ్డి ఎంపీపీ, జడ్పీటీసీ వర్గాల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించే బాధ్యతను తన భుజాన వేసుకున్నారు. సామాజికవర్గాల వారీగా నిర్వహిస్తున్న సమావేశాలకు వస్తున్న స్పందనను అడిగి తెలుసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల కన్వీనర్ లకు బ్లూటూత్ ఓటింగ్ మిషన్‌లను పంపిణీ చేసి వాటి వినియోగంపై హైదరాబాద్‌కు చెందిన సాంకేతిక నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వీటి ఆధారంగానే ఇంటింటి ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఎల్లారెడ్డి నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్ నియోజకవర్గంలో తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ఏకరువు పెట్టారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనులను తెలియజేశారు. సురేందర్ 2001 నుంచి తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన తీరును తెలియజేస్తూ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపిం చుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కామారెడ్డి నియోజకవర్గ భారాస ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టానని, ఎల్లారెడ్డి నియోజకవర్గ భారాస కార్యకర్తలకు అండగా నిలుస్తానని వెల్లడించారు. అయితే గజ్వేల్‌లో కేసీఆర్ అనుచరుల భూదందాలు కామారెడ్డిలో కూడా మొదలవుతాయని ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి విమర్శల ను మంత్రి కేటీఆర్ ఎలా ఎదుర్కొంటారనేది ప్రస్తుతం ఆసక్తి రేపుతోంది.

# జీవితాంతం సైన్స్ కోసం తపించిన సివి రామన్

### నవంబర్ 7న రామన్ జయంతి

విశాఖపట్టణం,నవంబర్7 సైన్సే నా మతం.. జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఖని.. సర్ సీవీ రామన్. .నోబెల్ బహుమతి అందు కున్న తొలి భారతీయ శాస్త్రవేత్త సీవీ రామన్.. నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురా పల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు.సముద్రం నీరు నీలి రంగులో ఎందుకుంటుందన్న అంశంపై సీ. వి. రామన్ చేసిన



ప్రయోగం ఓ సంచలనం. అనేక అద్భుతాలకు వేదిక గా నిలిచింది. ఈ అంశంపై ఎన్నో పరిశోధనలు ఆయన చేశారు. ఈ ప్రయోగాలే ఆయనను నోబెల్ చెంతన నిలబెట్టాయి. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సీవీ రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు





## నవంబర్ 9న భారత మార్కెట్లోకి అదిరిపోయే స్పోర్ట్స్ కార్లు.

ధర రూ. 2 కోట్లకు పైనే

భారతదేశ ఆటోమొబైల్ ఇండస్ట్రీపై విదేశీ కంపెనీల కన్ను పడింది. ఇండియన్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ప్రముఖ గ్లోబల్ కంపెనీలు తమ ప్రొడక్ట్స్‌ను ఇక్కడ కూడా లాంచ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి.తాజాగా ప్రముఖ బ్రిటీష్ స్పోర్ట్స్‌కార్ కంపెనీ లోటస్ 2023 నవంబర్ 9న భారత మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయింది

ఈ సంస్థ రెండు లైట్ వెయిట్ స్పోర్ట్స్ కార్లను రిలీజ్ చేయనుంది. ఈ ఆటోమోటివ్ ప్రొడక్ట్స్, కంప్లీట్లీ బిల్ట్ యూనిట్స్ గా దిగుమతి అవుతాయి. దీంతో వీటి ధరలు భారీగా ఉంటాయి.



# హెల్త్ ఇన్సూరెన్స్ యూజర్లకు గుడ్‌న్యూస్..

## క్లెయిమ్ కోసం 24 గంటలు ఆస్పత్రిలో ఉండక్కర్లే..!




ప్రజల్లో పెరుగుతున్న ఆర్థిక అక్షరాస్యత, తడిసి మోపెడవుతున్న వైద్య ఖర్చులు వెరసి.. ఆరోగ్య బీమా తీసుకునే వారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది.

అయితే దాని నుంచి ప్రతిఫలం పొందాలంటే బీమా కంపెనీలు సవాలక్ష కొర్రీలు పెడుతుంటాయి. వాటిలో ముఖ్యమైనది 24 గంటల హాస్పిటలైజేషన్. దీనిపై వినియోగదారుల ఫోరం కీలక తీర్పు ఇచ్చింది.

ఆరోగ్య బీమా పాలసీ ప్రయోజనాలు పొందాలంటే ఇన్స్యూరెన్స్ చేయబడిన వ్యక్తులు కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. వాటిలో ఒకటి 24 గంటలపాటు హాస్పిటల్ లో ఉండాల్సి రావడం. అయితే దీనివల్ల పలువురు బీమా మొత్తాన్ని అందుకునేందుకు తరచూ సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీన్ని గమనించిన కన్స్యూమర్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది.

మెడికల్ ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ కి అర్హత సాధించాలంటే 24 గంటల పాటు ఆస్పత్రిలోట్క ఉండాల్సిన అవసరం లేదని వడోదరలోని కన్స్యూమర్ కోర్టు స్పష్టం చేసింది. ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంలో ప్రత్యేక నిబంధనలు అమలుచేస్తోంది. 24 గంటలు ఆస్పత్రిలో ఉండకుండానే.. డే-కేర్ కింద పొందిన వైద్య సేవలకు బీమా క్లెయిమ్ చేసుకోవచ్చని తెలిపింది.

24 గంటల్లోపు పూర్తిచేసే ఆపరేషన్స్ విషయంలో ఈ నిబంధన వర్తించదని %×=ణూ×% తెలిపింది. అనస్థీషియా వినియోగించే ఏ వైద్య సేవలైనా ఓ రోజు ఆస్పత్రిలో ఉండకుండానే క్లెయిమ్ తీసుకోవచ్చని వెల్లడించింది. అయితే కన్సల్టేషన్ ఫీజు, ఇతర పరీక్షల ఖర్చులను డే-కేర్ ట్రీట్‌మెంట్ కింద పొందడం కుదరదని వినియోగదారులు గమనించాల్సి ఉంటుంది.

## భారత్ వృద్ధి రేటింగ్‌ను సవరించిన ఫిచ్.. మరింత దిగజారిన చైనా పరిస్థితి!

మాంద్యం పరిస్థితులు ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టేసినా.. ఇండియా ఓ బ్రైట్ స్పాట్ గా దూసుకుపోతోంది. అగ్ర రాజ్యాలు సైతం వృద్ధి బాటలో డకౌట్ అవుతున్న వేళ..భారత్ మాత్రం పరుగులు పెడుతోంది. ఇప్పటికే పలు సంస్థలు ఇండియా వృద్ధిపై సానుకూల దృక్పథాన్ని కనబరిచాయి. తాజాగా భారత్ పై ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ తన అంచనాలను విడుదల చేసింది.భారత్ మిడ్-టర్మ్ వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ ఫిచ్ అప్ డేట్ చేసింది. గతంలో ఇచ్చిన 5.5 శాతం వృద్ధి రేటుకు మార్పులు జోడించింది. 70 బేసిస్ పాయింట్ల మేర పెంచి 6.2 శాతానికి తీసుకెళ్లింది. అయితే ఇదే సమయంలో పొరుగు దేశం చైనా రేటింగ్ ను మాత్రం దారుణంగా కట్ చేసింది.

# “వోల్టాస్”కి టాటా గుడ్ బై..?




ప్రముఖ వ్యాపార సంస్థ, ఉప్పు నుంచి విమానాల దాకా వ్యాపారం చేస్తున్న టాటా గ్రూప్ తన గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయిస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి.టాటా గ్రూప్ వోల్టాస్ హోమ్ అప్లియెన్సెస్ వ్యాపారాన్ని విక్రయించాలనుకుంటున్నట్లుగా బ్లూమ్‌బర్గ్ నివేదించింది. టాటా గ్రూపుకు వోల్టాస్‌లో 30 శాతం వాటా ఉంది. వోల్టాస్ మొత్తం మార్కెట్ విలువ రూ.26,936 కోట్లుగా ఉంది. వోల్టాస్ పేరిట ఏసీలు, ఫ్రిడ్జ్‌ల వంటి హోం అప్లియెన్సెస్‌ని టాటా తయారు చేస్తోంది. మార్కెట్ లో నెలకొన్న పోటీని తట్టుకుని వ్యాపారాన్ని విస్తరించడం సవాలుతో కూడుకున్న వ్యవహారం కావడంతో వోల్టాస్ విక్రయించాలని అనుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

అయితే వోల్టాస్ విక్రయం గురించి ఇప్పటి వరకు టాటా బహిరంగ ప్రకటన ఏం చేయలేదు. దీనిపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తన జాయింట్ వెంచర్ పార్ట్‌నర్ అయిన అర్సెలిక్ ఏఎస్‌కు విక్రయించాలా..? లేకపోతే మరెవరికైనా విక్రయించాలా అనే దానిపై ఇంకా చర్చలు కొలిక్కి రాలేదని తెలుస్తోంది. కన్స్యూమర్ డ్యూరబుల్స్ లోకల్ జాయింట్ వెంచర్, వోల్ట్‌బెక్ హోమ్ అప్లియెన్సెస్‌ని ఈ విక్రయంలో చేర్చాలా..? వద్దా.? విషయాన్ని టాటా నిర్ణయించుకోలేదని విషయం తెలిసిన కొందరు వ్యక్తులు చెప్పారు.

వోల్టాస్ ముఖ్యంగా ఏసీలు, వాటర్ కూలర్లు, రిఫ్రిజిరేటర్లను తయారు చేస్తోంది. 1957లో ఈ సంస్థ ఏర్పాటైంది. దేశీయ రిఫ్రిజిరేటర్ల మార్కెట్ లో ఈ కంపెనీకి 3.4 శాతం, వాషింగ్ మిషిన్ల మార్కెట్ లో 5.4 శాతం వాటా ఉంది. భారత్ తో పాటు పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలకు తన ఉత్పత్తులను విక్రయిస్తోంది. ఈ నివేదిక బయటకు రావడంతో వోల్టాస్ షేర్లు మంగళశారం 2 శాతానికి పడిపోయి 813.80కి చేరింది. గత నెలలో ముడిసరుకుల ధరల కారణంగా వోల్టాస్ రెండో త్రైమాసిక లాభం మార్కెట్ అంచనాల కంటే తక్కువగా నమోదైంది.



## టైమ్డ్ అవుట్' అప్పీలుతో చరిత్రకెక్కిన బంగ్లాదేశ్‌కు భారీ షాక్!

ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి శ్రీలంకపై గెలిచి జోష్‌లో ఉన్న బంగ్లాదేశ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ షకీబ్ అల్ హసన్ జట్టుకు దూరమయ్యాడు.గాయం కారణంగా వన్డే వరల్డ్‌కప్-2023 ఈవెంట్ నుంచి నిష్క్రమించాడు.ఢిల్లీ వేదికగా సోమవారం శ్రీలంకతో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. తద్వారా వరల్డ్‌కప్ ఈవెంట్లో తొలిసారి లంకపై పైచేయి సాధించింది. అయితే, ఈ గెలుపు కంటే కూడా 'టైమ్డ్ అవుట్'కు అప్పీలు చేసిన కారణంగానే బంగ్లా జట్టు వార్తల్లో నిలిచింది.టైమ్డ్ అవుట్ అప్పీలుతో చరిత్రకెక్కిన షకీబ్‌లంక ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ నిర్ణీత సమయంలో బంతిని ఎదుర్కోవడంలో విఫలమయ్యాడనే కారణంగా బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ అప్పీలు చేశాడు. ఐసీసీ వరల్డ్‌కప్ నిబంధనల ప్రకారం అతడు రెండు నిమిషాల్లోపు బాల్‌ను ఫేస్ చేయలేదన్న విషయాన్ని అంపైర్ల దృష్టికి తీసుకువెళ్లి తన పంతంనెగ్గించుకున్నాడు.దీంతో అంతర్జాతీయ క్రికెట్లో టైమ్డ్ అవుట్‌గా వెనుదిరిగిన తొలి బ్యాటర్‌గా మాథ్యూస్ చరిత్రకెక్కగా.. ష?కీబ్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించాడంటూ విమర్శలు మూటగట్టుకుంటున్నాడు.

# నేను యుద్ధంలో ఉన్నాను, అవన్నీ పట్టించుకోను'

## – టైమ్?డ్? ఔట్?పై ముదిరిన వివాదం!




: 2023 వరల్డ్?కప్? సందర్భంగా సోమవారం శ్రీలంక, బంగ్లాదేశ్? మధ్య జరిగిన టైమ్?డ్ ఔట్? వివాదం ముదురుతోంది. దీనిపై బంగ్లాదేశ్? కెప్టెన్? షకీబ్? స్పందించాడు.

తాను యుద్ధంలో ఉన్నట్లు.. ఆ సమయంలో తనకు ఏది మంచిదనిపిస్తే అదే చేసినట్లు చెప్పాడు. షకీబ్? వ్యాఖ్యలకు మాథ్యూస్? గట్టి కౌంటర్? ఇచ్చాడు. ఇంతకీ మాథ్యూస్ ఏమన్నాడంటే?

%ూా ఎం దీూచీ ుఅఎవను ూబ్ జశీత్‌తీశీజవతీంం% : 2023 వరల్డ్?కప్ లో భాగంగా సోమవారం బంగ్లాదేశ్? మ్యాచ్?లో జరిగిన మ్యాచ్?లో శ్రీలంక ప్లేయర్ మాథ్యూస్? టైమ్?డ్ ఔట్? అయ్యాడు. ఇప్పుడీ వివాదం మరింత ముదురుతోంది. ఇరు జట్ల ప్లేయర్ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మాథ్యూస్?ను అంపైర్? టైమ్?డ్ ఔట్?గా ప్రకటించడం పట్ల బంగ్లా కెప్టెన్ షకీబ్? ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

'నేను యుద్ధంలో ఉన్నాను..'

ఈ విషయంపై మ్యాచ్? తర్వాత బంగ్లా కెప్టెన్ షకీబ్? స్పందించాడు. తాను యుద్ధంలో ఉన్నట్లు భావించానని.. అందుకే తనకు అనిపించింది తాను చేయాల్సి వచ్చిందన్నాడు. ఈ విషయంపై ఎన్నో విమర్శలు వస్తాయని అవన్నీ తాను పట్టించుకోనని చెప్పాడు. అయితే తమ విజయానికి టైమ్డ్ ఔట్ సాయం చేసిందని తెలిపాడు. ఇందులో దాచడానికి ఏమీ లేదని షకీబ్? స్పష్టం చేశాడు.

'అది సిగ్గుచేటు..'

అయితే షకీబ్? చేసిన వ్యాఖ్యలకు మాథ్యూస్? కౌంటర్ ఇచ్చాడు. బంగ్లాదేశ్?, ఆ టీమ్? కెప్టెన్?కు ఇది సిగ్గు చేటు అని అన్నాడు. క్రికెట్ ఇలా ఆడాలని అనుకోవడం, దానికోసం ఇంతలా దిగజారడం చూస్తుంటే ఏదో తప్పు జరిగిందని అనిపిస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'నేను క్రీజులోకి రెండు నిమిషాల్లోపే వచ్చాను.

హెల్మెట్ విరగడం చూసిన సమయంలోనూ ఇంకా ఐదు సెకన్ల టైమ్ మిగిలి ఉంది. ఇలాంటి సమయాల్లో కామన్‌సెన్స్?తో ఆలోచించాలి. నేను మన్కడింగ్ లేదంటే ఫీల్డింగ్?కు అడ్డంకిగా ఉండలేదు. కొంచెం కామన్‌సెన్స్?తో ఆలోచిస్తే సరిపోయేది' అని మాథ్యూస్ అన్నాడు. ఆ తర్వాత తాను 5 సెకన్ల ముందే క్రీజులోకి వచ్చానని ట్వీట్టర్?లో ఓ పోస్ట్ పెట్టాడు. దానికి టైమ్? స్టాంప్? ఉన్న ఫొటోను జతచేశాడు.

## వన్డేల్లో చరిత్ర సృష్టించిన అఫ్గనిస్తాన్ ఓపెనర్..

అరుదైన ఘనతలు



అఫ్గనిస్తాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అఫ్గన్ బ్యాటర్లెవరికీ గతంలో సాధ్యం కాని రికార్డు నెలకొల్పాడు.

కాగా ప్రపంచకప్-2023లో భాగంగా ముంబైలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్గనిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది.

ఈ క్రమంలో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్‌ను ఆసీస్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ 21 పరుగులకే పెవిలియన్‌కు పంపగా.. మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ నిలకడగా ఆడుతూ అర్ధ శతకంతో మెరిశాడు. అఫ్గన్ ఇన్నింగ్స్‌లో 18వ ఓవర్ ఐదో బంతికి మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో ఫోర్ బాది యాభై రెండు పరుగులు పూర్తి చేసుకున్నాడు.

అఫ్గన్ తొలి బ్యాటర్‌గా అరుదైన ఘనతలు

ఈ క్రమంలో అంతర్జాతీయ వన్డేల్లో ఒక ఏడాది(క్యాలెండర్ ఇయర్)లో అత్యధిక పరుగులు చేసిన అఫ్గనిస్తాన్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. తద్వారా అఫ్గన్ తరఫున మెరుగైన రికార్డు ఉన్న బ్యాటర్ రహ్మత్ షాను వెనక్కినెట్టి అతడి రికార్డు బ్రేక్ చేశాడు.

అదే విధంగా క్యాలెండర్ ఇయర్‌లో 50 కంటే ఎక్కువ పరుగులు ఏడుసార్లు సాధించిన అఫ్గన్ క్రికెటర్‌గా రహ్మత్ షా రికార్డును సమం చేశాడు. అంతేకాదు వరల్డ్‌కప్ చరిత్రలో ఆస్ట్రేలియాపై అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన అఫ్గన్ క్రికెటర్‌గా ఈ 21 ఏళ్ల ఈ రైట్‌హ్యాండ్ బ్యాటర్ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు.

# రష్మిక మార్ఫింగ్ వీడియో నాదే..

### జరిగిన దానికి చాలా చింతిస్తున్నా: జరా పటేల్






స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా ఏఐ డీప్ ఫేక్ వీడియో సామాజిక మాధ్యమాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు అందరూ ఈ చర్యను ఖండిస్తున్నారు.ఇప్పటికే కేంద్ర ఐటీ శాఖ మంత్రులు, అమితాబ్ బచ్చన్, ఎమ్మెల్సీ కవిత, నాగచైతన్య, మృణాళ్ ఠాకూర్ తదితర ప్రముఖులు రష్మిక మార్ఫింగ్ వీడియోపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను శిక్షించాలని కోరుతున్నారు. మరోవైపు తన ఫేక్ వీడియోపై రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే ఈ క్లిష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. తాజాగా ఒరిజిల్ వీడియో క్లిప్‌లో ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ జరా పటేల్ కూడా రష్మిక మార్ఫింగ్ వీడియోపై స్పందించింది. ఈ వీడియోకు తనకు ఎలాంటి సంబంధం లేదని, జరిగిన దానికి తాను చింతిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది.

**అంతా నిజం కాదు..**

ఏఐ డీప్ ఫేక్ వీడియో టెక్నాలజీని ఉప యోగించి నా బాడీకి ఒక ప్రముఖ నటి (రష్మిక మందన్నా) ముఖాన్ని జోడించారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం నా దృష్టికి కూడా వచ్చింది. ఈ వీడియో మేకింగ్‌లో నా ప్రమేయం ఎంత మాత్రమూ లేదు. జరిగిన దానికి నేను చాలా చింతిస్తున్నాను. ఇలాంటి ఫేక్, మార్ఫింగ్ వీడియోలను చూస్తుంటే మహిళలు, చిన్నారుల భవిష్యత్‌పై ఆందోళనగా ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఏదైనా షేర్ చేసుకోవాలన్న భయంగా ఉంటోంది. దయచేసి ఇలాంటి చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి దాని విషయంలో నిజ నిర్ధారణ కూడా అవసరం. మనం ఇంటర్నెట్‌లో చూసేవన్నీ నిజం కాదు' అని ఇన్ స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చింది జరా పటేల్. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది





# 'ఆ చీర నాకు ప్రాణం



పెళ్లి చీరలో జాతీయ అవార్డును అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది అందాభామ అలియాభట్. ఈ విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'ఆ చీర నాకు ప్రాణం. ఏదైనా పెద్ద ఈవెంట్ అయితే ముందు గుర్తొచ్చేది ఆ చీరే. నాకు నగలపై కూడా ఇంట్రెస్టుండదు. ఆ చీర అంటే మాత్రం ఎందుకో పిచ్చి. సాధారణంగా నాలాంటి ఆడవాళ్లు ఇలాంటి వేడుకల్లో కొత్తకొత్త డ్రస్సుల్లో కనిపించాలనుకుంటారు. నేను మాత్రం ఆ చీరలోనే కనిపించాలనుకుంటా. నాకు అదో తృప్తి' అంటూ చెప్పుకొచ్చింది అలియా. తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ ' కుటుంబంతో ప్రశాంతంగా ఉండాలనుకుంటే ముఖ్యంగా మనం సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి. అక్కడి కామెంట్స్ చదివినా, చూసినా మనశ్శాంతి ఉండదు. అపోహలు, అపార్థాలు తలెత్తే ప్రమాదం ఉంది. నా అదృష్టం.. అర్థం చేసుకునే భర్త దొరికాడు' అని ఆనందం వ్యక్తం చేసింది అలియాభట్

# యాత్ర 2 రెడీ

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్లలో ఒకరు మహి వి రాఘవ్. ఈ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి 2019లో వచ్చిన పొలిటికల్ జోనర్ ప్రాజెక్ట్ యాత్ర. ఏపీ (పూర్వ ఆంధ్రప్రదేశ్) దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రయాణం నేపథ్యంలో తెరకెక్కిన ఈ బయోపిక్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. వైఎస్సార్ పాత్రలో మమ్ముట్టి నటించారు. తాజాగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచేందుకు సీక్వెల్ యాత్ర 2 రెడీ అవుతోంది. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ జర్నీ నేపథ్యంలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్‌లో వైఎస్సార్ (తండ్రి)పాత్రలో మమ్ముట్టి నటిస్తుండగా.. వైఎస్ జగన్ (కొడుకు పాత్ర)గా కోలీవుడ్ యాక్టర్ జీవా లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించాడు డైరెక్టర్. వైఎస్ జగన్ రాజకీయ ప్రయాణంలో అప్పటి కాంగ్రెస్ చీఫ్ సోనియాగాంధీ కూడా ఉంటుందని తెలిసిందే. ఈ చిత్రంలో కథానుగుణంగా సోనియాగాంధీ పాత్ర ఉండనుండగా.. ఈ రోల్‌లో కనిపించబోయే నటి ఎవరో క్లారిటీ ఇచ్చాడు డైరెక్టర్. సోనియాగాంధీ రోల్‌లో జర్మనీ నటి సుజానే బెర్‌నెర్ట్ నటిస్తోంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశాడు. సోనియాగాంధీకి కాపీలా ఉన్న సుజానే లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. జర్మనీలో జన్మించిన సుజానే కమర్షియల్ యాడ్స్, హిందీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, పలు టీవీ సీరియల్స్‌లో నటించింది. మరి సుజానే బెర్‌నెర్ట్ యాత్ర 2లో ఎలాంటి పర్‌ఫార్మెన్స్ ఇవ్వబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. కాగా యాత్ర 2లో ఏపీ మాజీ సీఎం, టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు పాత్ర కూడా ఉండనుండగా.. ఈ పాత్రలో ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ మహేశ్ మంజ్రేకర్ కనిపించబోతున్నారని ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

యాత్ర 2ను, సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏపీ ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. యాత్ర 2 నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ ఇప్పటికే సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

## ఈ ఘటనతో తీవ్రంగా కలత చెందా : జారా పటేల్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకు సంబంధించిన ఓ మార్ఫింగ్ వీడియో ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమవుతోంది. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, టాలీవుడ్ స్టార్ హీరో నాగచైతన్య సహా పలువురు ఇప్పటికే రష్మికకు మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో జారా పటేల్ కూడా మార్ఫింగ్ వీడియోపై స్పందించింది వీడియో చూసి తీవ్రంగా కలత చెందినట్లు చెప్పిం ది. 'అందరికీ హాయ్, నా శరీరాన్ని, ప్రముఖ బాలీవుడ్ నటి (రష్మికను ఉద్దేశిస్తూ) ముఖాన్ని ఉపయోగించి ఎవరో డీప్‌ఫేక్ వీడియోను రూపొందించినట్లు నా దృష్టికి వచ్చింది.



# మా ఊరి పొలిమేర 2..

## చిన్న సినిమా..పెద్ద ఫలితం

%సత్యం రాజేష్ లీడ్ రోల్‌లో అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన చిత్రం 'మా ఊరి పొలిమేర 2'. గౌరీకృష్ణ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.ఈ సందర్భంగా నిర్మాత గౌరీకృష్ణ మాట్లాడుతూ 'ఇది ఊహించని విజయం. ప్రేక్షకుల నుంచి ఇంత గొప్ప స్పందన వస్తుందని అనుకోలేదు. అందరూ చిన్న సినిమాగానే చూశారు. ఫలితం మాత్రం పెద్ద సినిమాలా వచ్చింది.రోజు రోజుకు వసూళ్లు పెరుగుతున్నాయి. థియేటర్‌లు కూడా పెరిగాయి. ఆడియెన్స్ ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. ప్రతి ట్విస్ట్‌కు థ్రిల్ ఫీలవుతున్నారు.

నేటి సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనల ప్రేరణతో దర్శకుడు ఈ కథను రాసుకున్నాడు. కాన్సెప్ట్ కూడా కొత్తగా ఉండటంతో అందరూ ఆదరిస్తున్నారు. గీతా ఆర్ట్స్‌కు చెందిన వంశీ నందిపాటి విడుదల చేయడంతో సినిమాకు మరింత ప్లస్ అయ్యింది' అని చెప్పారు.

## భవిష్యత్తులో ఆలోచన మరింత భయానకంగా ఉంది

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఈ పేరు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. అందుకు కారణంగా ఆమెకు సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ కావడమే. కొందరు జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలువురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాజాగా రష్మిక ఫేక్ వీడియోపై టాలీవుడ్ స్టార్ నటుడు నాగచైతన్య స్పందించారు. 'టెక్నాలజీని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చూస్తుంటే నిజంగా ఎంతో నిరుత్సాహం కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇది ఏ స్థాయికి చేరుతుందో అన్న ఆలోచన మరింత భయానకంగా ఉంది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలి. దీని బారిన పడిన బాధితులైన వారిని రక్షించడానికి కఠిన చట్టాల్ని అమలు చేయాలి' అని అన్నారు. ఈ మేరకు